

19వ వసంతంలోకి ...

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం

విజయనగరం

శుక్రవారం 02-01-2026 పేజీలు : 17


6వ పేజీలో

# అంబరాన్నంటిన సంబరాలు



# రూ.10 కోట్లు తాగేశారు!

- డిసెంబర్ 31 మద్యం రికార్డ్ బ్రేక్
- గత ఏడాది రికార్డులను తిరగరాసిన మందుబాబులు
- డిసెంబర్ 31న రాత్రి భారీగా మద్యం అమ్మకాలు



2వ పేజీలో

# విశాఖ టీడీపీలో ఐక్యతా రాగం..!

- తమ మధ్య కుమ్ములాటలు లేవంటూ స్పష్టీకరణ
- ఇదంతా మీడియా సృష్టి అని వెల్లడి
- ఎంపీ భరత్- ఎమ్మెల్యేల మధ్య దూరం పెరిగిందనే ప్రచారం
- దీనిపై క్లారిటీ ఇచ్చిన ఎంపీ భరత్



2వ పేజీలో

## కలెక్టరేట్‌లో నూతన సంవత్సర వేడుకలు



6వ పేజీలో



2లో

## సీపీ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## నూతన సంవత్సర వేడుకల్లో కట్టుదిట్టమైన భద్రత



3వ పేజీలో

- 83 కూడళ్లలో 2721 వాహనాల తనిఖీలు
- డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ఉక్కుపాదం
- న్యూ ఇయర్ తో విశాఖ పోలీసుల గట్టి నిఘా



## ఆధ్యాత్మిక శోభతో కొత్త ఏడాది ఆరంభం

(వార్త 6వ పేజీలో)

# విశాఖ టిడిపిలో ఐక్యత రాగం !

- తాను మళ్ళీ ఎంపీగానే పోటీ చేస్తానని వెల్లడి
- ఎమ్మెల్యేగా పోటీ చేసే ఉద్దేశం లేదంటూ క్లారిటీ



(విశాఖపట్నం : మేజర్ న్యూస్)

గత కొద్ది నెలలుగా విశాఖ టిడిపిలో నేతల మధ్య సయోధ్య లేదంటూ విస్తృతంగా ప్రచారం జరిగింది.ఎంపీ అలాగే ఎమ్మెల్యేల మధ్య పొసగడం లేదంటూ వార్తలు వెలుపడ్డాయి.దీనిపై సోషల్ మీడియాలోనే కాదు మెయిన్ మీడియాలో కూడా వార్తా కథనాలు వెలుపడ్డాయి.ఎంపీ భరత్ వచ్చే ఎన్నికలలో ఎమ్మెల్యేగా పోటీ చేయాలని ఉద్దేశంతో రెండు నియోజకవర్గాలపై దృష్టి సారించారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.అందుకే ఆయన ఆ నియోజకవర్గాలలో చురుకుగా పార్టీ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా చురుకుగా పని చేస్తున్నారని తెలుస్తుంది.వచ్చే ఎన్నికలలో భీమిలి నుంచి పోటీ చేసే అవకాశం ఉన్నట్లు ప్రచారమైతే విస్తృతంగా జరుగుతుంది.అయితే దీనిపై ఎంపీ భరత్ స్పందిస్తూ ఒక క్లారిటీ ఇచ్చారు.తాను మళ్ళీ ఎంపీగానే పోటీ చేస్తానని స్పష్టం చేశారు.ఎమ్మెల్యేగా పోటీ చేసే ఆలోచన లేదని తెలియజేశారు.రెండు నియోజకవర్గాలలో తాను ఎక్కువగా వేలుపెడుతున్నట్లు ప్రచారం జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధికి అలాగే విశాఖ అభివృద్ధికి సహకరించాలని ఉద్దేశంతో తాను వివిధ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నాను కానీ తనకు ఎమ్మెల్యేగా పోటీ చేసే ఆలోచన అయితే ఎప్పటికి లేదని క్లారిటీ ఇచ్చారు. ఇదంతా మీడియాలో వస్తున్న కథనాలు మాత్రమేనని వాస్తవం అయితే లేదని స్పష్టం చేశారు. విశాఖ టిడిపిలో లుకలుకలు అంటూ జరుగుతున్న ప్రచారానికి దీంతో ఫుల్ స్టాప్ పెట్టారు.విశాఖ టిడిపి నేతలు మధ్య ఎటువంటి అభిప్రాయ బేధాలు లేవని, తామంతా కలిసి పనిచేస్తున్నట్లు వెల్లడించారు.మరోపక్క ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ విశాఖ టిడిపి నేతల మధ్య గత కొంతకాలంగా అభిప్రాయ బేధాలు ఉన్నాయంటూ జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని వెల్లడించారు.తాము అంతా పార్టీ అధిష్టానం మేరకు అలాగే ప్రభుత్వ ఆదేశాల మేరకు విశాఖ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్నామని తెలియజేశారు.అయితే తాను మళ్ళీ ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం ఉన్నట్లు చెప్పారు. ఒకవేళ పార్టీ అధిష్టానం ఎంపీగా పోటీ చేయమంటే పార్టీ ఆదేశాల మేరకు తప్పకుండా పోటీ చేయడం జరుగుతుందన్నారు. అయితే తాను ఎమ్మెల్యేగా పనిచేసేందుకే ఇష్టపడతానని చెప్పారు.అయితే వీరిద్దరూ తమ మనసులో ఉన్నది బయటికి చెప్పినప్పటికీ కూడా అంతర్గతంగా వారి ఆలోచన సరళి వేరేగా ఉన్నట్లు రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు.తొందరపడి అనవసరంగా నోరు జారి అధిష్టానం దృష్టిలో చెడ్డగా కనిపించే కంటే,మౌనంగా ఉండటమే మంచిదని, సమయం, సందర్భం బట్టి మాట్లాడితే సరిపోతుంది అని నేతలు ఒక నిర్ణయానికి వచ్చి వారి వారి అభిప్రాయాలు చేసినట్లు ప్రచారం జరుగుతుంది.అయితే ఇదివరకు ఎమ్మెల్యేలంతా ఒకవైపు ఎంపీ మరోవైపు అన్నట్లుగా వ్యవహారం సాగింది. ఒకరిద్దరు ఎమ్మెల్యేలు ఎంపీ భరత్ కు తమ మద్దతు ఇస్తున్నప్పటికీ కూడా మెజార్టీ నాయకులు మాత్రం ఎంపీ భరత్ దూకుడును వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తుంది.భరత్ ముఖ్యమంత్రి బంధువు కావడం వల్ల ఎమ్మెల్యేలు నేరుగా ఆయనపై వ్యాఖ్యానించడానికి సాహసం చేయలేకపోతున్నారు.విశాఖలో సుమారుగా అన్ని నియోజకవర్గాలలో ఎంపీ భరత్ వేలుపెడుతున్నట్లు ఇప్పటికే టిడిపి నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.పార్టీలో అలాగే అధికారిక కార్యక్రమాలలో తమకు ప్రాధాన్యత తగ్గుతూ ఉందని ఆవేదన చెందుతున్నట్లు తెలుస్తుంది.అయితే ఈ విషయం ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి వెళ్లినట్లు సమాచారం. ఇదిలా ఉండగామరోపక్క జనసేన నాయకులు టిడిపి నేతల వ్యవహార శైలిపై మండిపడుతున్నారు.చలా కార్యక్రమాలలో జనసేన నేతలకు ప్రాధాన్యత ఇవ్వకుండా టిడిపి నేతలు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు అంటూ చర్చించుకుంటున్నారు.ఇదే విషయాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు తెలుస్తుంది.జీవీఎంసీ ఎన్నికలు దగ్గర వస్తు ఉండటంతో పార్టీ నేతల మధ్య మనస్పర్ధలు, అభిప్రాయ బేధాలు వద్దంటూ అటు టిడిపి అధిష్టానం నుంచి ఇటు జనసేన అధిష్టానం నుంచి ఆదేశాలు వచ్చినట్లు తెలుస్తోంది.కూటమి పార్టీలు కష్టపడి జీవీఎంసీ ఎన్నికలలో మెజార్టీ సీట్లు సాధించే దిశగా కృషి చేయాలని తెలియజేసినట్లు సమాచారం.ఒక విధంగా టిడిపి – జనసేన నేతల మధ్య చిన్న పాటి దూరం పెరిగినట్లు ప్రచారం జరుగుతుంది.మరోవైపు టిడిపి నేతలలో మనస్పర్ధలు దృష్ట్యా విశాఖ రాజకీయాలలో చర్చ కొనసాగుతుంది.ఈ నేపథ్యంలోనే ఎంపీ భరత్ తనపై వస్తున్న ప్రచారం పై స్పష్టత ఇస్తూ తన అభిప్రాయాన్ని వెల్లడించారు.తాను ఎట్టి పరిస్థితుల్లో కూడా వచ్చే ఎన్నికలలో ఎమ్మెల్యేగా పోటీ చేసేది లేదంటూ స్పష్టం చేశారు.మరపక్క ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కూడా ఈ విషయంపై తన అభిప్రాయాన్ని వెల్లడించారు.ప్రస్తుతానికైతే విశాఖ టిడిపి లో జరుగుతున్న చర్చకు ఫుల్ స్టాప్ పడినట్లు తెలుస్తుంది.

# రూ.10 కోట్లు తాగేశారు...!

- ఖజానాకు కాసుల వర్షంమద్యం కొనుగోలులో కొత్త రికార్డు
- 257 మంది పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా మద్యం విక్రయాలు జోరుగా సాగాయి. మందుబాబులు పాత రికార్డులు చెరిపేస్తూ.. మద్యం కొనుగోలులో కొత్త రికార్డులు సృష్టించారు.న్యూ ఇయర్ కు మందుబాబులు గ్రాండ్ వెల్ కమ్ చెబుతూ భారీగా మద్యం కొనుగోలు చేశారు. నిజమైన టాక్స్ పేయర్స్ అని నిరూపించుకుంటూ రాష్ట్ర ఖజానాకు కాసుల వర్షం కురిపించారు. మందుబాబుల తాకిడికి వైన్ షాపుల ముందు నో స్టాక్ బోర్డులు పెట్టాల్సిన పరిస్థిథీ ఏర్పడినట్లు తెలుస్తుంది.కొత్త సంవత్సరానికి గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పారు. మందుబాబులు డిసెంబర్ 31న ఉదయం నుంచే దుకాణం షురూ చేశారు.న్యూ ఇయర్ సందర్భంగా ప్రభుత్వం ప్రత్యేక వెసులుబాటు కల్పించింది. దీంతో నిర్దేశిత సమయం వరకుబార్లు, రెస్టారెంట్లు, పబ్బుల్లో కూడా ఆల్కహాల్ సర్వ్ చేసేందుకు అనుమతి లభించింది. ఈ నిర్ణయం అమ్మకాలపై భారీ ప్రభావం చూపింది. నగరాల్లో ఎక్కడ చూసినా క్యూ లైన్లు కనిపించాయి. కౌంటర్లకు క్షణం తీరిక లేకుండా పోయింది. ప్రీమియం బ్రాండ్లు అందుబాటులోకి తీసుకురావడంతో కొనుగోళ్లు భారీగా పెరిగాయి.డిసెంబర్ 31న విశాఖపట్నంలో అత్యధికంగా అమ్ముడైన నిర్దిష్ట బ్రాండ్ల జాబితా బహిరంగంగా అందుబాటులో లేదు, కానీ సాధారణంగా బ్లెండర్స్ ప్రైడ్,ఇంపీరియల్ బ్లూ, మెక్ డాల్స్ నెంబర్ వన్,100 పేపర్స్ వంటి ప్రముఖ బ్రాండ్లు, వివిధ రకాల విస్కీలు, రమ్, వోడ్కా, వైన్లకు డిమాండ్ ఎక్కువగా పెరిగింది. దీంతో మద్యం అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. ముఖ్యంగా పండుగల సమయంలో ఈ బ్రాండ్లకు ఎక్కువగా డిమాండ్ ఉంటుంది.కానీ డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం వినియోగం బాగా పెరిగింది. ప్రభుత్వం బార్లకు అమ్మకాలకు వెలుసుబాటు ఇవ్వడంతోమందుబాబులు ఎక్కువగా మద్యాన్ని కొనుగోలు చేశారు డిసెంబర్ 31 న ఒక్కరోజే రూ. 9 కోట్ల 96 లక్షలు తాగేసినట్టు సమాచారం.గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది అధికంగా మద్యం కొనుగోలు అయినట్టు తెలుస్తుంది.ఏడాదికి ఒకరోజు ఇలా తమ ఆనందాన్ని పంచుకోవడం కోసం మందుబాబులు ఎక్కువగా మద్యాన్ని కొనుగోలు చేశారు.బుధవారం తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు విశాఖలో గల అన్ని వైన్ షాపులు మందు బాబులతో సందడిగా కనిపించాయి.ఒక్కొక్కరు పెద్ద మొత్తంలో బాటిల్స్ ను కొనుగోలు చేస్తూ అక్కడి నుంచి వెళ్లడం జరిగింది.కొందరు బార్లలోనే తిష్ట వేసి మద్యం బాగా సేవించారు.ఏదైతేనేం రాష్ట్ర ఖజనాకు మాత్రం భారీగా కాసుల వర్షం కురిసింది.వైన్ షాపుల గల్లా పెట్టెలు నిండాయి.అయితే చాలా ప్రాంతాలలో మందుబాబులు రోడ్లపై చిందులేస్తూ పలువురికి ఇబ్బందులు కలిగించారు.చాలా ప్రాంతాల్లో మందుబాబులు రోడ్లపైకి వచ్చిన ఘర్షణ పడటంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పోలీసులు డ్రంకన్ డ్రైవ్ పరీక్షలకే ప్రాధాన్యం ఇచ్చి, వైన్ షాపుల వద్ద పరిస్థితిని పట్టించుకోలేదని ఆరోపణలు వచ్చాయి. మద్యం దుకాణాలు, బారుల్లో 21 సంవత్సరాల లోపు వారికి మద్యం సరఫరా చేయకూడదనే నిబంధనను డిసెంబరు 31న తుంగలో తొక్కారు. చాలా దుకాణాల్లో చిన్న పిల్లలకు కూడా మద్యం అమ్మేశారనే ఆరోపణలు వచ్చాయి. దుకాణాలు మూసివేసిన గొలుసు దుకాణాల ద్వారా మద్యం వ్యాపారులు సొమ్ము పోగేసుకున్నారు.



# సీపీ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన సిబ్బంది



(విశాఖ క్రైం: మేజర్ న్యూస్)

2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నగర పోలీసు కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి, పోలీసు శాఖ అధికారులు,సిబ్బంది హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ కార్యాలయంలో అధికారులు మర్యాదపూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ, నగరంలో శాంతి భద్రతల పరిరక్షణకు అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా ప్రతి ఒక్కరూ మరింత బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు పోలీసు కమిషనర్లు, డీసీపీలు, ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకల్లో కట్టుదిట్టమైన భద్రత

- నూతన సంవత్సరం సంబరాల్లో పోలీసుల పహారా
- చట్టవిరుద్ధాలకు చెక్..
- విశాఖలో విస్తృత వాహన తనిఖీలు





**విశాఖ క్రైం, జనవరి 01, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా, ఆపశ్రతులు లేకుండా నిర్వహించేందుకు నగర పోలీసు కమీషనర్ డా. శంఖబ్రత బాగ్చి, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు విశాఖ నగరంలో పోలీసులు విస్తృత వాహన తనిఖీలు చేపట్టారు.డిసెంబర్ 31వ తేదీ రాత్రి నగరంలోని అన్ని ప్రధాన కూడళ్ల వద్ద పోలీసులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు.ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ, గంజాయి తదితర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, మద్యం సేవించి వాహనం నడపడం, నిర్లక్ష్య డ్రైవింగ్, అధిక లోడ్ వాహనాలు, వాహన రికార్డుల పరిశీలనతో పాటు ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించారు.నగర వ్యాప్తంగా 83 ముఖ్య కూడళ్లలో నిర్వహించిన ఈ తనిఖీలలో మొత్తం 2721 వాహనాలను పరిశీలించారు. లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ విభాగాల సంయుక్త చర్యల్లో 99 బహిరంగ మద్యపానం కేసులు, 644 మోటార్ వెహికల్ కేసులు నమోదు చేసి, రెండు వాహనాలను సీజ్ చేశారు.తనిఖీల్లో హెల్మెట్ లేకుండా ప్రయాణించిన 506 ద్విచక్ర వాహనదారులపై, నిబంధనలకు విరుద్ధమైన నంబర్ ప్లేట్ గల వాహనాలపై ఒక కేసు, 34 ట్రిపుల్ రైడింగ్ కేసులు, 257 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, ఇతర 103 మోటార్ వాహన నిబంధనల ఉల్లంఘన కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.నూతన సంవత్సర వేడుకల్లో ప్రజల భద్రతే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టామని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సహకరించిన పౌరులకు పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు.



# గిరిజన యువ సమ్మేళనం లో అంబరాన్ని తాకిన సంబరం

## ఆకట్టుకున్న గిరిజన సంప్రదాయ నృత్యాలు




**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 1, మేజర్‌న్యూస్:** భారత ప్రభుత్వ యువజన వ్యవహారాల మరియు క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా జరుగుతున్న 17వ గిరిజన యువ సమ్మేళనంలో గురువారం యువత సాంస్కృతిక ప్రదర్శనలతో ఉత్సాహం అంబరాన్ని తాకింది. ఝార్ఖండ్, ఛత్తీస్‌గడ్, ఒడిస్సా రాష్ట్రాలకు చెందిన గిరిజన యువత ఈ కార్యక్రమంలో పోటాపోటీగా తమ సంప్రదాయ వేషధారణతో సాంస్కృతిక ప్రదర్శనలను ఇచ్చారు. రంగురంగుల సంప్రదాయ వస్త్రధారణతో, ఉత్సాహభరతమైన నృత్యాలతో విద్యార్థులు తమ గిరిజన సంస్కృతి మూలాలను చాటి చెప్పారు. పంటలు చేతికి వచ్చే సమయంలో పాడుకునే సంప్రదాయ గీతాలు, నృత్యాలతో పాటు వివాహ కార్యక్రమాలలో చేసే పెళ్ళి సందడి పాటలు, ప్రకృతిని ఆరాధిస్తు స్త్రీ, పురుషులు కలిసి చేసే వన మహోత్సవాలను వేదికపై ప్రదర్శస్తూ వాటి ప్రాధాన్యతను వివరించిన తీరు ఆకట్టుకుంది. డిజిటల్ యుగంలోను తమ సాంస్కృతిక గుర్తింపును గిరిజన యువత ఎలా పరిరక్షించుకుంటూన్నారో ఈ ప్రదర్శనలు స్పష్టంగా చూపించారు, గిరిజన సంప్రదాయ వేషధారణలో చేసిన ఆత్మీయ సంగీతం, లాయాత్మక నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్దులను చేశాయి. వేణువు, డప్పులు వంటి సంప్రదాయ వాద్యాలు ఈ ప్రదర్శనలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో మై భారత్ (నెహ్రూ యువకేంద్ర సంఘటన్) విశాఖపట్నం ఉప డెఒరక్టర్ జి.మహేశ్వరరావు, సీనియర్ పాత్రికేయుడు ఎన్.నాగేశ్వరరావు పలువురు అధికారులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# గాయత్రి విద్యా పరిషత్ విద్యార్థులకు మూడు కంపెనీలలో 220 మందికి ఉద్యోగాలు

**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 1, మేజర్‌న్యూస్:** గాయత్రీ విద్యా పరిషత్ లో లో నిర్వహించిన ప్రాంగణ నియామకాల కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు సంస్థ యాజమాన్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డ్రైవ్ లో టాటా ఎలక్ట్రా న్రిక్స్, బెంగళూరు, ఫ్లెక్మానిక్స్, చెన్నై, మదర్సన్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్, చెన్నై అనే మూడు బహుళజాతి కంపెనీలు పాల్గొని మొత్తం 220 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ–ప్లేస్మెంట్ టాక్ లో కంపెనీల హెచార్ ప్రతి నిధులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వై. రామ్మోహన రావు,అసోసియేట్ డైరెక్టర్,కౌన్సిల్ ఫర్ స్కిల్స్ అండ్ కంపిటెన్సీస్ సి ఎస్ ఈ ఇండియా మాట్లాడుతూ టాటా ఎలక్ట్రానిక్స్ బెంగళూరులో ఐఫోన్ అసెంబ్లీ యు నిర్వహిస్తోందని, అక్కడ ముఖ్యంగా మహిళా అభ్య ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు పిఎఫ్ వసతి సదుపాయం, ఇతర అలవెన్సులు జీతంతో పాటు అందిస్తుందని తెలిపారు. టాటా సంస్థ భారతదేశ గర్వకారణం అత్యంత కీలకమై బ్రాండ్ కావడంతో విద్యార్థులకు మంచి అభివృద్ధి కి అవకాశాలు వుంటాయని పేర్కొన్నారు. శ్రీ విద్యా సాగర్ ఎం.,ఏజీఎం హెచ్ఆర్ (మానవ వనరులు),కౌన్సిల్ ఫర్ స్కిల్స్ అండ్ కంపిటెన్సీస్ సి ఎస్ ఈ ఇండియా మాట్లాడుతూ ఫ్లెకానిక్స్, ఒక ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థ మదర్సన్ కంపెనీ ఆటోమొబైల్ స్పేర్ పార్ట్స్ తయారీ గామిగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా గౌరవనీయులు డి. దక్షిణామూర్తి గారు వైస్ ప్రెసిడెంట్ గాయత్రి విద్యా పరిషత్ అధ్యాపకులు మరియు సిబ్బంది ఎంపికైన విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ఆచార్య పి.రాజగణపతి గారు మాట్లాడుతూ విద్యార్థుల కృషి, పట్టుదలతో పాటు కళాశాల అందించిన నాణ్యమైన విద్య ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని వారు పేర్కొన్నారు. గాయత్రి విద్యా పరిషత్ సభ్యులు,కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.ఎస్ బోస్, ప్లేస్మెంట్ అధికారి ఆచార్య సరిత, యూజీ డైరెక్టర్ శ్రీ డి.గిరిధర్,తో పాటు అధ్యాపకులు మరియు సిబ్బంది ఎంపికైన విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా క్యాంపస్ ప్లేస్మెంట్లను సమర్థవంతంగా నిర్వహించిన ప్లేస్మెంట్ విభాగం మరియు ప్లేస్మెంట్ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులకు ఉత్తమ ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కళాశాల నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ ప్లేస్మెంట్ విజయాలు కళాశాల ఖ్యాతిని మరింత పెంచడమే కాకుండా, ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయని కళాశాల అధికారులు అభిప్రాయపడ్డారు.

# గీతంలో నూతన సంవత్సర వేడుకలు



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 1, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నూతన సంవత్సర వేడుకలలో భాగంగా భారీ కేక్ మిక్సింగ్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.నూతన సంవత్సర సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గీతం ప్రో–వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, గీతం హస్పిటాలిటి విభాగం డెఒరక్టర్ హేమంత బగ్గ, రూపేష్, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కేక్ మిక్సింగ్‌లో అనేక రకాల డ్రైఫ్రుట్‌తో తయారు చేశారని తెలిపారు. ఈ సందర్భంగా గౌతమ్‌రావు మాట్లాడుతూ విద్యార్థులు ఐక్యమత్యంతో, స్నేహ భావంతో, ఉన్నత లక్ష్యాలను సాధించాలని తెలిపారు. విద్యార్థులు నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో గీతం వివిధ విభాగాల అధిపతులు, విద్యార్థులు, చెఫ్‌లు పాల్గొన్నారు.

# భారత ఆర్థిక సంఘం వార్షిక సమావేశం




**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 1, మేజర్‌న్యూస్:** భారత ఆర్థిక సంఘం వార్షిక సమావేశం డిసెంబర్ 21 నుంచి 23 వరకు ఉస్మానియా యూనివర్శిటిలో జరిగింది. భారత ఆర్థిక సంఘ వార్షిక సమావేశానికి ఆంధ్రవిశ్వవిద్యాలయం విశ్రాంత ఆర్థిక ఆచార్యుడు డాక్టర్ కొండపల్లి పరమేశ్వరరావు ఒక సెషన్ కి అధ్యక్షత వహించారు. వికసిత్ భారత్ 2047 అభివృద్ధి చెందిన దేశ సాధన దిశగా వేస్తున్న అడుగులు అనే అంశంపై వివిధ ప్రముఖ ఆర్థిక వేత్తలు పరిశోధనా పత్రాలు సమర్పించారు. ఈ సెషన్ కు అధ్యక్షత వహించిన విశ్రాత ఆర్థిక ఆచార్యులు డాక్టర్ కొండపల్లి పరమమేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో ఉన్న వివిధ రాష్ట్రాల ప్రముఖ ఆర్థికవేత్తలు పరిశోధకులు పాల్గొని వారి పరిశోధన పత్రాలు సమర్పించి విధానం పై ప్రశంసించారు. భారతదేశంలో 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారడానికి ఆర్థిక వేత్తలు ఇచ్చిన సూచనలు సలహాలును ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. ఇటీవల రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలు రైతులుకు, బడుగు బలహీన వర్గాలకు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు అందరికీ అందుబాటులోకి రావడం ప్రశంసనీయంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేటి నుండి పట్టాదార్ పాస పుస్తకాలు పంపిణీ

## తాసిల్దార్ శ్రీను బాబు



**ఆనందపురం, జనవరి 1, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు రాజు ముద్ర తో వ్యవసాయ పట్టాదారు పాస్ పుస్తకాలను భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు నేటి నుండి పంపిణీ చేయనున్నట్లు ఆనందపురం మండలం తాసిల్దార్ ఎస్. శ్రీనుబాబు తెలిపారు.అందులో భాగంగా ఆనందపురం మండలంలో ఈనెల 2వ తేదీ నుండి 9వ తేదీ వరకు గ్రామపంచాయతీ సచివాలయాల్లో పాస పుస్తకాలు పంపిణీ చేస్తామని వ్యవసాయదారులు వేలిముద్రలతో పాస పుస్తకాలు రైతులకు అందజేస్తామని సంబంధిత సచివాలయ పంచాయతీలకు , అధికారుల ద్వారా సమాచారం అందించామని ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనుబాబు తెలిపారు.




## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన దల్లి



**భోగాపురం, జనవరి 2: మేజర్ న్యూస్ :** కొత్త సంవత్సరం వేడుకలు భోగాపురం జనసేన పార్టీ కార్యాలయం ఆవరణలో అంబరాన్నంటాయి. ఎమ్మెల్యే లోకం నాగ మాధవిని కలసిన కూటమి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఏ రావివలస పంచాయతీ నాయకులు దల్లి శ్రీను ఆధ్వర్యంలో ఆమెను కలసి పుష్పమాలలు ఇచ్చి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కె.రాంబాబు, కె.వెంకటరమణ, జీరు గోపి, గురుమూర్తి, డోప్ప ఎర్రయ్య, వి.రాము తదితర నాయకులు పాల్గొన్నారు.

## అకులకట్టలో ఇంటింటికీ సురక్షిత నీరు

### – జల్ జీవన్ మిషన్ కుళాయిల ప్రారంభం



**బాడంగి, జనవరి1, మేజర్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిష్టాత్మక జల్ జీవన్ మిషన్ పథకం కింద అకులకట్ట గ్రామంలో ఏర్పాటు చేసిన ఇంటింటి త్రాగునీటి కుళాయిలను గురువారం గ్రామ సర్పంచ్ ఉయ్యాల సత్యనారాయణ మరియు మాజీ సర్పంచ్ రావిపల్లి సింహాచలం నాయుడు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'హర్ ఘర్ జల్' లక్ష్యంతో ప్రతి ఇంటికీ సురక్షితమైన, స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఈ పథకం అమలుతో మహిళలు రోజువారీ నీటి కోసం ఎదుర్కొంటున్న కష్టాలు తొలగిపోతాయని, గ్రామ ఆరోగ్యం మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల ఐక్యతతో ఇలాంటి సంక్షేమ పథకాలు విజయవంతమవుతున్నాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామ పంచాయతీ కార్యదర్శి వై జ్యోతి ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేష్ కాంట్రాక్టర్ ఎల్.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాలకు భక్తుల తాకిడి



**పూసపాటిరేగ, జనవరి 1, మేజర్ న్యూస్ :** పూసపాటిరేగ మండలంలోని పలు ప్రధాన దేవాలయాలకు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలను గురువారం నిర్వహించారు. కుమిలి ద్వాదశ దేవాలయాల్లో ఉన్న కాళికాదేవి ఆలయంతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి, సత్యనారాయణ మూర్తి స్వాములతో పాటు నరసింహస్వామి ఆలయాలను భక్తులు సందర్శించి ప్రత్యేక పూజలను చేసుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కొమ్మపల్లి కామేశ్వర శర్మ విచ్చేసిన భక్తులకు గోత్ర నామాలతో కూడిన ప్రత్యేక పూజలను చేయడమే కాకుండా పంచామృత, కలస పూజలను కూడా నిర్వహించారు. కందివలస సమీపంలో ఉన్న శ్రీ శిరిడి సాయి ఆలయంకు భక్తులు పోటెత్తారు. నూతన సంవత్సరం పురస్కరించే కొని అదే విధంగా గురువారం కూడా కలిసి రావడంతో ఆలయానికి భక్తులు తాకిడి అధికం కావడంతో సాయి గురువు విజయరామయ్య ఆధ్వర్యంలో పాటు పంచామృత అభిషేకాలను నిర్వహించారు. షిరిడి సాయిని ప్రత్యేకంగా పలు పుష్పాలతో అలంకరించి, సాయి మహిమాన్విత గీతాలను సాయి రిత్వికులు ఆలపించారు. కోనాడ పురాతన ఉమామహేశ్వర వేణుగోపాల స్వామి ఆలయాల్లో కూడా భక్తులు వేకువజాము నుంచే ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. నాగరాజ్ శర్మ ప్రత్యేక పూజలను నిర్వహించి తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. పూసపాటిరేగ శివాలయంలో కూడా శివనామ స్మరణతో భక్తజనం పోటెత్తారు. విచ్చేసనం భక్తులకు ఆలయ అర్చకులు జలాభిషేకాలతో పాటు పంచామృతాలతో కూడిన అభిషేకాలను నిర్వహించారు.

# రహదారి నిబంధనలను విధిగా పాటించాలి

### – జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి – మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



**విజయనగరం, జనవరి 1 : మేజర్ న్యూస్ :** రహదారిపై ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి కోరారు. గురువారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను ప్రారంభించి, గోడ పత్రికలను, కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారిపై జాగ్రత్తగా వాహనాన్ని నడపడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని, జరుగుతున్న ప్రమాదాలలో 90 శాతం నిబంధనలు పాటించకపోవడం వల్లే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు తమ కుటుంబాలను, పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు జనవరి ఒకటి నుంచి నుండి 31 వరకు జరుగుతాయని, ఈ నెల రోజుల పాటు రహదారి భద్రతా నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ వర్గాల ప్రజలకు, వాహన చోదకులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప రవాణా కమిషనర్ డి. మణి కుమార్, మోటారు వాహన తనిఖీ అధికారులు మురళీకృష్ణ, దుర్గ ప్రసాద్, శశి కుమార్, రవి శంకర్ ప్రసాద్, వెంకట రావు, శివ రామ గోపాల్, రమేష్ కుమార్, ఉష, శ్రావ్య, ఐశ్వర్యలక్ష్మి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరం అంతా "బంగారు" మయం



**భోగాపురం, జనవరి 2: మేజర్ న్యూస్ :** భోగాపురం మండలం పోలిపల్లి గ్రామంలో ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల టీడీపీ ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు ఇంటివద్ద నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లిమర్ల నియోజకవర్గానికి చెందిన నాలుగు మండలాల ఎన్డీయే కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై బంగార్రాజుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర వేళ పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అధికారులు హాజరుకావడం ద్వారా కర్రోతు బంగార్రాజు రాజకీయ ప్రాధాన్యత, ప్రజల్లో ఉన్న ఆదరణ స్పష్టంగా కనిపించిందని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు.

## కూనాయవలస మినీ అంగన్వాడి కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలు



**తెర్లాం, జనవరి 1 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని కూ నాయ వలస మినీ అంగన్వాడి కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. గురువారం జరిగిన వేడుకల్లో అంగన్వాడి కార్యకర్త వి సింహాచలం ఆధ్వర్యంలో పిల్లలు అంగరంగ వైభవంగా గీతాలు ఆలపించి పలు రకాల ఆటపాటలతో అలరించారు. నూతన సంవత్సరం వారికి మంచి భవిష్యత్తును కలుగజేయాలని తామరందరికీ అన్ని రకాల సౌకర్యాలు ప్రభుత్వం అందించాలని వారు కోరుకున్నారు .ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి తీపి మిఠాయిని అందరు సేవించి ఆనందించారు. ఈ సందర్భంగా జరిగిన వేడుకల్లో ఆయా లక్ష్మి గర్భిణీలు బాలింతలు ప్రీస్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

## ఘనంగా బొబ్బిలి కోటలో నూతన సంవత్సర వేడుకలు



**బొబ్బిలి, జనవరి 01: మేజర్ న్యూస్ :** బొబ్బిలి రాజుల అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిండిపోయిన బొబ్బిలి కోట అని చెప్పవచ్చు. ఈ మేరకు గురువారం నూతన సంవత్సర వేడుకల్లో గౌరవ మాజీ మంత్రివర్యులు, ఏపీ అటవీశాఖ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఆర్.వీ.ఎస్.కె.రంగారావు (సుజయ్ నాయన) మరియు గౌరవ శాసనసభ్యులు శ్రీ ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) బొబ్బిలి కోటలో ప్రజలకు అందుబాటులో ఉండి, వచ్చిన ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. బొబ్బిలి నియోజకవర్గమే కాకుండా, పక్క నియోజకవర్గాల నుంచి కూడా రాజుల అభిమానులు పెద్దయెత్తున కోటకు వచ్చి ఇద్దరు అన్నదమ్ములకు శుభాకాంక్షలు తెలిపారు. కోటకు వచ్చిన ప్రజలకు టిఫిన్లు, స్నాక్స్ ఏర్పాటు చేశారు.మధ్యాహ్నం సుమారు గం?02:00 వరకు ఎంతో ఓపికగా ఇద్దరు అన్నదమ్ములు స్టేజ్ పైన ప్రజలకు అందుబాటులో ఉన్నారు. కోటకు వచ్చిన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చూసుకున్న పోలీసు డిపార్టుమెంటు వారిని, తమ ఆట పాటతో వచ్చినవారిని అలుపెరగకుండా అలరించిన "రామ్ ప్రసాద్" టీమ్ ను, ఆహార ఏర్పాట్లు చేసిన టీమ్‌ని ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన ప్రత్యేకంగా అభినందించారు.

# యువనేతను కలిసేందుకు పోటీపడ్డ జనం





**– నియోజకవర్గ నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు – కిక్కిరిసిన వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం – అందరినీ పలకరిస్తూ శుభాకాంక్షలు తెలియజేసిన కృష్ణ చైతన్య**

నరసన్నపేట జనవరి 1 మేజర్ న్యూస్: నరసన్నపేట వైయస్సార్సీపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలు ఆద్యాంతము కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, జన సందోహంతో ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. యువ నేత డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ను కలిసేందుకు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు నియోజకవర్గ నలుమూలల నుండి భారీ ఎత్తున చేరుకున్నారు . వైయస్సార్సీపీ నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ఉదయం 8 గంటల నుండి సాయంత్రం వరకు పార్టీ కార్యాలయంలో కార్యకర్తలకు నాయకులకు అందుబాటులో ఉండి, వచ్చిన అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, పేరుపేరునా పలకరిస్తూ కార్యకర్తల్లో నూతన సంవత్సర ఉత్సాహాన్ని నింపారు. యువనేతను కలిసేందుకు కార్యకర్తలు పోటీపడ్డారు. వేదిక ప్రాంగణంలో మూడు మండలాల ఎంపీపీలు, నాలుగు మండలాల నాయకులు కృష్ణ చైతన్యతో పాటు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ నలుమూలల నుండి భారీ సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలి రావడంతో వైయస్సార్సీపీ కార్యాలయం జనంతో నిండిపోయింది. వచ్చిన వారందరికీ నరసన్నపేట వైయస్సార్సీపి నాయకత్వం స్వీటు, హాటు, టీ, కాఫీ ఏర్పాట్లతో ముంచేత్తారు. నరసన్నపేట వైఎస్ఆర్సిపి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని యువ నేతకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మాన కృష్ణ చైతన్య నియోజకవర్గ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.

# ఫుల్ జోష్ తో నూతన సంవత్సరానికి స్వాగతం

**– ఆత్మీయత తో ప్రజా ప్రతినిధులు,నేతలకు ప్రముఖులకు శుభాకాంక్షలు – పలాస ఎమ్మెల్యే శిరీష, మాజీ మంత్రి సీదిరి, మున్సిపల్ చైర్మన్ గిరిబాబు, ప్రముఖ సామాజి కవేత్త శ్రీధర్ నివాసాలకు శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీపడిన అభిమానులు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలంటూ.. ప్రముఖులు ఉద్ఘటన**





**పలాస, జనవరి 1, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరం సందర్భంగా గురువారం పలాస నియోజకవర్గ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష,రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు,పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం చైర్మన్ బల్ల గిరిబాబు,ప్రముఖ న్యాయవాది,పలాస పిఎసిఎస్ పూర్వ అధ్యక్షులు దువ్వాడ శ్రీధర్ (బాబా) లకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో పోటీపడ్డారు.పలాస కాశీబుగ్గ జంట పట్టణాలలో నూతన సంవత్సర వేడుకలు ఆత్మీయ వాతావరణం లో జరిగాయి. నూతన సంవత్సరానికి పలాస నియోజకవర్గ ప్రజలు సరికొత్తగా స్వాగతం పలికారు. 2026 ఏడాదికి గ్రాండ్ వెల్కమ్ చెబుతూ వేడుకలు చేసుకున్నారు. స్నేహితులు,బంధుమిత్రులు, ఉద్యోగులు,వ్యాపారులు,కార్మికులు,మహిళలు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఎమ్మెల్యే గౌతు శిరీష ఇంట.పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష నివాసంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి.నియోజకవర్గ నలుమూలల నుంచి కూటమి పార్టీలకు చెందిన నేతలు,కార్యకర్తలు,ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు,కార్మికులు,కర్షకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీపడ్డారు.డాక్టర్ అప్పలరాజు నివాసం వద్ద..రాష్ట్ర మాజీ మంత్రి, వైఎస్ఆర్సిపి పలాస నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సీదిరి అప్పలరాజు నివాసం వద్ద ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.నూతన సంవత్సర శుభాకాంక్షలు డాక్టర్ అప్పలరాజు కు తెలిపేందుకు పలాస నియోజకవర్గం నలుమూలలతో పాటు ఇచ్ఛాపురం,టెక్కలి నియోజకవర్గాలకు చెందిన వైఎస్ఆర్సిపి నేతలు,కార్యకర్తలు,అభిమానులు భారీగా తరలివచ్చారు.ఈ వేడుకల్లో భాగంగా డాక్టర్ అప్పలరాజు వైయస్సార్సీపి నేతలు,కార్యకర్తలు నడుమ కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నూతన సంవత్సర వేళ రాష్ట్ర ప్రజలకు ఆయురారోగ్య,సకల సంతోషాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు.అదేవిధంగా ఈసారి అనూహ్యంగా పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం చైర్మన్ బల్ల గిరిబాబు నివాసానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు భారీగా అభిమానులు తరలివచ్చారు.తొలుత మున్సిపల్ కమిషనర్ ఇ.శ్రీనివాస్ తో పాటు అధికారులు,ఉద్యోగులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.అలాగే ఆర్టీసీ ఎన్ఎంయూ యూనియన్ నేతలు,ఆంజనేయ ట్రాలీ రిక్షా యూనియన్ నేతలు,టైల్స్ నిర్మాణ సంఘం కార్మికులు,ఆటో రిక్షా యూనియన్ సభ్యులు,ఏపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘాల నేతలు,పలు డ్వాక్రా మహిళా సంఘాల ప్రతినిధులు,తాపీ మేస్త్రి సంఘం నేతలు,పలాస కాశీబుగ్గ జీడి పరిశ్రమ యాజమాన్య సంఘాలు,న్యాయవాదులు,పలు కార్మిక సంఘాలు,వాణిజ్య,వ్యాపార సంఘాల ప్రతినిధులు,వైఎస్ఆర్సిపి నేతలు, కార్యకర్తలతో పాటు రాజకీయాలకు అతీతంగా ఉన్న తటస్థ వాదులు కూడా భారీ సంఖ్యలో బల్ల గిరిబాబుకు శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీపడ్డారు.అలాగే ప్రముఖ న్యాయవాది,పలాస జిల్లా కేంద్ర సాధన కమిటీ కన్వీనర్,సామాజిక వేత్త దువ్వాడ శ్రీధర్ (బాబా) నివాసం వద్ద కూడా వేలాది మంది అభిమానుల మధ్య నూతన సంవత్సర వేడుకలు ఆయన జరుపుకున్నారు.ముఖ్యంగా పలాస రూరల్ మండలం తో పాటు స్థానిక మున్సిపాలిటీ,వజ్రపుకొత్తూరు,మందస మండలాల నుంచి భారీగా అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు తరలివచ్చారు.వారందరికీ ఆయన అల్పాహార విందు ఏర్పాటు చేశారు.టిడిపి నేత,సీనియర్ కౌన్సిలర్,కార్మిక సంఘాల గౌరవాధ్యక్షులు దువ్వాడ శ్రీకాంత్ నివాసం వద్ద కూడా ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరిగాయి.ఆయనకి శుభాకాంక్షలు తెలిపేందుకు పలువురు పట్టణ ప్రముఖులతో పాటు,పలు కార్మిక సంఘాల నేతలు,ఉద్యోగులు,అభిమానులు అసంఖ్యాకంగా తరలి వచ్చారు.




## జనసంద్రంగా కింజరాపు అభిమాన గణం

**– నిమ్మాడలో పోటెత్తిన కార్యకర్తలు, అభిమానుల జన సందోహంకేంద్ర, రాష్ట్ర మంత్రులకు శుభాకాంక్షల వెల్లువ**



**కోటబొమ్మాళి, జనవరి 1, మేజర్‌న్యూస్:** ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా నిమ్మాడలో కింజరాపు అభిమాన గణం జనసంద్రంగా మారింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్ కు జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.ఏటా ఆనవాయితీగా ఆంగ్ల సంవత్సరం ఆరంభంలో నిమ్మాడకు తరలివచ్చి కింజరాపు కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేయడం ఓ సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా కింజరాపు కుటుంబ సభ్యులు వచ్చిన ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరిస్తూ, వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు.ఏళ్ల తరబడి కింజరాపు కుటుంబంపై ప్రజల్లో నెలకొన్న అపారమైన అభిమానాన్ని ఈ సందడి మరోసారి స్పష్టంగా చాటింది. అభిమానుల భారీ రాక నేపథ్యంలో పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రజలు, నాయకులు, కార్యకర్తలకు కింజరాపు కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా, రాష్ట్ర స్థాయి ఉన్న అధికారులు వచ్చి కేంద్ర, రాష్ట్ర మంత్రులకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, రెవెన్యూ డివిజన్ అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, శాసన సభ్యులు గొండు శంకర్, గౌతు శిరీష,బెందాలం అశోక్, మామిడి గోవిందరావు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వేల సంఖ్యలో వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణతోనే నూతన ఏడాదికి స్వాగతం

**– మొక్కలు నాటిన కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, జనవరి 1, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని శ్రీకాకుళం జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం పండుగ వాతావరణం నెలకొంది. ఆంగ్ల నూతన ఏడాదికి స్వాగతం పలుకుతూ జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను పలు శాఖల ఉన్నతాధికారులు తమ సిబ్బందితో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.వేడుకల్లో భాగంగా ఆర్భాటాలకు పోకుండా పర్యావరణ పరిరక్షణకు కలెక్టర్ ప్రాధాన్యమిచ్చారు. కలెక్టరేట్ ఆవరణలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నూతన కలెక్టరేట్ సముదాయం వద్ద నూతనంగా నిర్మిస్తున్న రహదారికి ఇరువైపులా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలిసి ఆయన మొక్కలు నాటారు. రహదారి సుందరీకరణలో భాగంగా నీడనిచ్చే మొక్కలను నాటి, వాటికి నీరు పోశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రకృతిని కాపాడుకోవడమే మనం భవిష్యత్ తరాలకు ఇచ్చే గొప్ప కానుకని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణను సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కోరారు. కొత్త ఏడాదిలో జిల్లాను హరితమయంగా మార్చేందుకు అధికారులు, ప్రజలు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైసిపి పార్టీ కార్యాలయంలో మిన్నంటిన నూతన సంవత్సర సంబరాలు



**ఆనందపురం, జనవరి 1, మేజర్‌న్యూస్:** కొత్త ఉత్సాహం, ఆశయాల మధ్య భీమిలి నియోజకవర్గం ఆనందపురం పార్టీ కార్యాలయం నూతన సంవత్సర వేడుకలకు వేదికైంది. గురువారం ఉదయం నుండే కార్యాలయ ప్రాంగణం ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానుల కోలాహలంతో కిక్కిరిసిపోయింది. ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ , వైయస్సార్ సీపీ జిల్లా పార్టీ అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయ కర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఈ వేడుకలో అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ మిఠాయిలు పంపిణీ చేశారు. జిల్లా నలుమూలల నుండి భారీ సంఖ్యలో ప్రజాప్రతినిధులు తరలివచ్చి చిన్న శ్రీను గారికీ, వారి కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ పరిధిలో పార్టీ ఎస్. ఇ. సి మెంబర్లు, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు, మండల మరియు డివిజన్ పార్టీ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీ లు ,కార్పొరేటర్లు. జిల్లా, నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, మండల కమిటీల సభ్యులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, సోషల్ మీడియా కార్యకర్తలు, మహిళా ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు స్థానిక ముఖ్య నాయకులు , ప్రజా ప్రతినిధులు , వైసిపి కార్య కర్తలు , చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు , వేలాది మంది ప్రజలు పాల్గొని తమ నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కార్యాలయం ఆవరణ అంతా పండుగ వాతావరణం నెలకొనగా, వచ్చిన వారందరికీ చిన్న శ్రీను గారు , సిరమ్మ స్వయంగా అభివాదం చేస్తూ నూతన సంవత్సర ఆకాంక్షలు తెలియజేశారు.

# అంబరాన్నంటిన సంబరాలు..

**● ఉత్సాహ వాతావరణంలో వేడుకలు ● బీచ్ రోడ్ లో సందడి కేక్ లు కట్ చేసి, బాణాసంచా కాల్చి ఆనందం పంచుకున్న ప్రజలు ● 2025 కి గుడ్ బై చెప్పిన ప్రజలు..2026 కి ఘనంగా స్వాగతం**

**విశాఖ సిటీ, జనవరి 1, మేజర్‌న్యూస్:** కొత్త సంవత్సరం ప్రారంభమైంది. కొత్త సంవత్సరానికి స్మార్ట్ సిటీ విశాఖపట్నం నగర ప్రజలు అంగరంగ వైభంగా స్వాగతం పలికారు. ఒక్కసారిగా హ్యాపీ.. న్యూ ఇయర్ అనే అరుపులు అంబరాన్నింటాయి. అందరూ శుభాకాంక్షలు చెప్పుకొని చిందులు వేశారు. తారాజువ్వలు ఆకాశంలో తళుకులీనాయి. కేక్ కటింగ్‌లతో చిన్నా పెద్దలు చిందులతో.. ఉరకలెత్తే ఉత్సాహంతో.. యువత బీచ్ రోడ్లపై కేరింతలతో 2026కి స్వాగతం పలికారు. అందమైన మనసుతో ప్రకృతిలోని అందాన్నీ, సరికొత్త ఉత్తేజాన్ని నూతన సంవత్సరంలోనే కాకుండా, జీవితాంతం అస్వాదిస్తూ ఉండాలని నగరవాసులంతా మనస్ఫూర్తిగా తమ హృదయ స్పందనలతో నిర్వహించిన సెలబ్రేషన్లు ఆకట్టుకున్నాయి. నగరమంతా 2025కి వీడ్కోలు తెలుపుతూ... కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ యువత పులకించింది. ముఖ్యంగా యువకులు, విద్యార్థులు, కొత్త ఏడాదికి ఘనంగా స్వాగతం పలికారు. కొన్ని కాలేజీలు, యూనివర్శిటీలు, పాఠశాలల వారు ముందుగానే కొత్త సంవత్సర వేడుకలు చేసుకున్నారు. నగరంలోని పలు పబ్ లు హోటళ్లు, నక్షత్ర హోటళ్లు, రిసార్టుల్లో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 6గంటల నుంచి రాత్రి ఒంటిగంట వరకు రుషికొండ, ఆర్కేబీచ్, సాగర్ నగర్ బీచ్, ఎండాడ బీచ్ తదితర ప్రాంతాల్లో సెలబ్రేషన్స్ జరుపుకున్నారు. కేక్‌లు కట్ చేసి ఉత్సహం..ఉల్లాసంతో సందడి చేశారు. అపార్టుమెంట్లు, కాలనీల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసి సందడి చేశారు. బొకేలు, కేకులు, పూల కొనుగోలతో మార్కెట్లన్నీ కిటకిటలాడాయి. పోలీసు భద్రత నడుమ విశాఖలో ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరిగాయి. అందమైన మనసుతో ప్రకృతిలోని అందాన్నీ, సరికొత్త ఉత్తేజాన్ని నూతన సంవత్సరంలోనే కాకుండా, జీవితాంతం అస్వాదిస్తూ ఉండాలని నగరవాసులంతా మనస్ఫూర్తిగా తమ హృదయ స్పందనలతో నిర్వహించిన సెలబ్రేషన్లు ఆకట్టుకున్నాయి. నగరమంతా 2025కి వీడ్కోలు తెలుపుతూ... కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ యువత పులకించింది. ఈ సందర్భంగా, విశాఖలోని పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. అర్ధరాత్రి నుంచే భక్తులు ఆలయాలకు తరలివచ్చారు. ముఖ్యంగా సంపత్ వినాయకుని దర్శనం కోసం భారీగా వచ్చారు. దీంతో ఆలయాల్లో సందడి నెలకొంది.

# ఆధ్యాత్మిక శోభతో కొత్త ఏడాది ఆరంభం



**విశాఖ సిటీ, జనవరి 1, మేజర్‌న్యూస్:** భక్తి పర్వదినంగా మారిన నూతన సంవత్సరాదికొత్త ఏడాది వేళ ఆలయాల వద్ద జనసంద్రం2026కి దేవుడి ఆశీస్సులతో ఆరంభంకొత్త సంవత్సరం పూజలతో మొదలుడ ఆలయాల్లో రద్దీవిశాఖపట్నం : మేజర్ న్యూస్‌కొత్త సంవత్సరం 2026కి స్వాగతం పలుకుతూ భక్తులు ఆలయాల బాట పట్టారు. ఉదయం నుంచే విశాఖ లో ప్రధాన దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కొత్త ఏడాదిని శుభప్రదంగా ప్రారంభించాలని ఆకాంక్షతో కుటుంబ సమేతంగా ఆలయాలకు చేరుకున్న భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకాల్లో పాల్గొన్నారు. సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, శ్రీ కనక మహా లక్ష్మి అమ్మవారి దేవస్థానం,సంపత వినాయక,ఇస్కాన్ మందిరం వంటి ఆలయాల్లో భక్తుల రద్దీ అధికంగా కనిపించింది. తెల్లవారుజాము నుంచే దర్శనాల కోసం క్యూలైన్లు ఏర్పడగా, ఆలయాల పరిసర ప్రాంతాలు భక్తుల సందడితో మార్మోగాయి. ప్రత్యేక శాంతి పూజలు, హోమాలు, అర్చనలు నిర్వహించడంతో ఆలయ వాతావరణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. క్యూలైన్‌ల నియంత్రణ, త్రాగునీరు, ప్రసాద పంపిణీ వంటి సదుపాయాలను మెరుగుపరిచారు. భద్రత దృష్ట్యా పోలీస్ శాఖ అదనపు బందోబస్తు ఏర్పాటు చేసి, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టింది. కొత్త సంవత్సరం తొలి రోజున దేవుని దర్శనంతో శుభారంభం కావాలన్న విశ్వాసంతో భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చారు. భక్తుల ప్రార్థనలు, మంత్రోచ్చారణలతో ఆలయాలు ప్రతిధ్వనించగా, కొత్త ఏడాది శాంతి, సుఖసమృద్ధులతో సాగాలన్న ఆశాభావం అందరిలో కనిపించింది.

# కలెక్టరేట్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు**

విశాఖపట్నం, జనవరి 01 మేజర్ న్యూస్‌విశాఖ జిల్లా కలెక్టరేట్‌లో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ కలెక్టరేట్ సిబ్బందితో కలిసి కొత్త సంవత్సరం వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2026 సంవత్సరం జిల్లాకు అన్ని రంగాల్లో పురోగతి తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది సమష్టిగా పనిచేయాలని సూచించారు. బాధ్యతాయుత పాలన, పారదర్శకత, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వేడుకలలో ప్రత్యేక ఉప కలెక్టర్లు, వివిధ విభాగాల జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొని పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఆనందోత్సాహాలతో వేడుకలను ముగించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ను పలువురు ఉన్నతాధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలకు బదులుగా విద్యార్థులకు ఉపయోగపడేలా పుస్తకాలు, పెన్నులు, సంజీవని నిధికి చెక్కులు అందజేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో జాయింట్ కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్, వీఎంఆర్డీఏ కమిషనర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పలు సంస్థల ప్రతినిధులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు తదితరులు ఉన్నారు..

# పేదలకు దుప్పట్లు పంపిణీ



**ఆరిలోవ, జనవరి 1, మేజర్‌న్యూస్:** పాత డైరీఫార్మ్ వద్ద ఉన్న ఇందిరా గాంధీ నగర్ లో గురువారం ఆనంద్ మార్గ ఆశ్రమం నూతన సంవత్సరం పురస్కరించుకుని 350 దుప్పట్లు పేదలకు పంపిణీ చేశారు. అనంతరం ధ్యాన శిబిరం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆచార్య సౌమ్యనం ద అవధూత ఆధ్వర్యంలో జరిగింది. నగరంలో ఉన్న ఆనంద మార్గ సభ్యులు భజన, ధ్యానం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆచార్య సౌమ్యంద మాట్లాడుతూ మానవ జన్మ చాలా విలువైనదని దాన్ని సార్థకత చేసుకోవాలని కోరారు. .స్మార్ట్ వార్త సంపాదకులు పూజారి రవి,.ఆనంద్ మార్గ్ సీనియర్ సభ్యులు వై ఎన్ న్రాజు, వైఎ. న్. రాజు, ఆర్‌ఏ పాత్రో, ఉష, చలం కళ్యాణి,తదితరులు పాల్గొని ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. అనంతరం సభ్యులందరూ సహపంక్తి భోజనాల్లో పాల్గొన్నరు.

# ఏయూలో నూతన సంవత్సర వేడుకలు



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 1, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం ఏయూ రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబులు ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఏయూ అధికారులు, ఉద్యోగులు పెద్దసంఖ్యలో ఏయూ వీసీ, రెక్టార్, రిజిస్ట్రార్‌లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేశారు. విభాగాల సిబ్బంది అధికారులను కలసి శుభాకంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర శోభను ఆంధ్రవిశ్వవిద్యాలయం సంతరించుకుంది. ఉద్యోగులు, అధికారులు పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. నూతన సంవత్సరంలో సానుకూల ఆలోచనలు, సరికొత్త శక్తితో విశ్వవిద్యాలయ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్‌కు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# ఏయూ పూర్వ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి అభినందన వెల్లువ



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 1, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయ పూర్వ వీసీ ఆచార్య పి.వి.జీ.డి. ప్రసాదరెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు పలువురు ప్రముఖులు తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రము ఖులు, ఆచార్యులు, వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ పరిశోధకులు, విద్యార్థులు, తదితరులు అభినందన తెలిపారు. గురువారం ఆచార్య పసాదరెడ్డి తో స్వయం వచ్చి వందలాది మంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేకు కటింగ్ చేసారు.




## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారికి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 1, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్‌కు జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.తనకు నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ప్రజల సహకారం, అధికారుల సమన్వయంతో జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆమె తెలిపారు.నూతన సంవత్సరం జిల్లాకు శాంతి, సుభిక్షం, సమృద్ధి తీసుకురావాలని, ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం కలగాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రతి ఒక్కరి సహకారం ఎంతో కీలకమని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## ఎంపీపీ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మండల అధికారులు



**పరవాడ, జనవరి 1, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని మండల పరిషత్ అధ్యక్షులు (ఎంపీపీ) పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావుకి మండల స్థాయి అధికారులు వారి స్వగృహం నందు కలిసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు, నూతన సంవత్సరం మండల ప్రజలకు శాంతి, సుభిక్షం, అభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు.మండల అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా అమలు కావాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన, త్రాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో మరింత ప్రగతి సాధించాల్సిన అవసరం ఉందని తెలిపారు., మండలంలో చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా అమలు చేస్తామని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటామని ఎంపీపీ కి భరోసా ఇచ్చారు. ప్రజాప్రతినిధులు అధికారుల మధ్య సమన్వయంతోనే మండలం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఈ శుభాకాంక్షల కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ రమేష్ నాయుడు, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, వివిధ శాఖలకు చెందిన అధికారులు, పంచాయతీ కార్యదర్శిలు సిబ్బంది పాల్గొని ఎంపీపీ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**: స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు**



**నర్సీపట్నం, జనవరి 1, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, అన్ని రాజకీయ పార్టీల నాయకులకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన వీడియో సందేశంలో ఆయన రాష్ట్ర అభివృద్ధి ఆవశ్యకతను ప్రజలకు చెప్పారు.రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రధానమంత్రి గారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అలుపెరగని కృషి చేస్తున్నారని స్పీకర్ కొనియాడారు. ఈ కొత్త సంవత్సరంలో రాష్ట్రాన్ని మరింత మెరుగ్గా తీర్చిదిద్దేందుకు వారి కృషి ఫలించాలని ఆకాంక్షించారు."రాజకీయాలు ముఖ్యం కాదు అని.. రాష్ట్రాభివృద్ధి ముఖ్యం అని స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టం చేశారు. రాష్ట్ర శ్రేయస్సు కోసం అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఏకతాటిపైకి రావాలని, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అందరూ సహకరిస్తేనే రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లగలమని తెలిపారు.అలాగే, రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందితేనే మన పిల్లల భవిష్యత్తు బాగుంటుంది. రాష్ట్రం బాగుంటేనే భావి తరాలకు భరోసా ఉంటుంది అని తెలిపారు. అందుకే ప్రతి ఒక్కరూ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, అందరి సహకారంతో రాష్ట్రాన్ని ఉన్నత స్థితికి తీసుకెళ్దామని స్పీకర్ ఆకాంక్షించారు.

# జోనల్ కార్యాలయం ప్రారంభంలో పాల్గొన్న ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 1, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ జోన్ 7 నుంచి జోన్ 10 కి మారిన సందర్భంగా, మహా విశాఖ నగరపాలక సంస్థ విశాఖపట్నం, అనకాపల్లి జోనల్ కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జోనల్ కార్యాలయాన్ని జీవీఎంసీ కమిషనర్ చేతుల మీదగా ప్రారంభింప చేశారు. అనంతరం జీవీఎంసీ ఆఫీస్ పరిసరాలు, మరియు చెత్త డంపింగ్ యార్డ్ ని కూడా పరిశీలన చేశారు. అనంతరం జీవంసి సిబ్బందితో మాట్లాడుతూ ముందుగా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, వీరందరూ బాగుండాలని మీరందరూ బాగుంటే ప్రజలందరూ బాగుంటారని కొనియాడారు. అనకాపల్లి ని అత్యద్భుతంగా సుందరకరంగా తీర్చిదిద్దాలంటే ఏ ఒక్కరితో అవ్వదని అందరి సమిష్టి బాధ్యతని మీ అందరి సహకారం ఎంతైనా అవసరం ఉందని, అందరూ ఒక కుటుంబంలో కలిసిమెలిసి ఉండాలని అప్పుడే అభివృద్ధి చేయగలమని , అభివృద్ధి లోటుపాట్లు నాకన్నా మీకే ఎక్కువ తెలుస్తుందని, దానికోసం ఎప్పటికప్పుడు రివ్యూస్ కండక్ట్ చేస్తే తద్వారా మీరు మాకు సలహాలు ఇవ్వచ్చని, మీ సలహాలు నేను స్వాగతిస్తామని తద్వారా ప్రజలకు మేలైన అభివృద్ధి చేయచ్చని అన్నారు. కొన్ని పరిస్థితుల్లో కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలని మన పరిధిలో దాటి అయినా సరే సమస్యని పరిష్కరించాలని, దానివల్ల ఒకరు ఇద్దరు వ్యతిరేకించిన పరవాలేదు కానీ దానివల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది అని, ఈ కఠినమైన నిర్ణయాలు వల్ల నేను ఓడిపోయిన పర్వాలేదు గానీ అభివృద్ధి చేయడానికి నేను వెనుకాడనని దానివల్ల ఊరు బాగుపడుతుందని అన్నారు. గతంలో జరిగిపోయిన దాని గురించి ఆలోచించవద్దని జరగవలసిన అభివృద్ధి కోసం మాత్రమే ఆలోచించాలని హితవ చేశారు. అతి త్వరలోనే ఈ జీవీఎంసీ కార్యాలయాన్ని తీసివేసి ఇక్కడ కొత్త బిల్డింగు కట్టుకుందామని, అలాగే ఇక్కడ ఉన్న డంపింగ్ యార్డ్ అతి త్వరలోనే తరలిస్తామని, మీ ఇబ్బందుల్ని అర్థం చేసుకుంటున్నారని అన్నారు. విశాఖపట్నంలో అన్ని జోన్ల కన్నా మన అనకాపల్లి జోన్ లోనే ఎక్కువ టాక్స్ కలెక్ట్ చేసిన సంబంధిత అధికారులకు అభినందనలు తెలియజేశారు. అలాగే ఈరోజు జీవీఎంసీ ఆఫీస్ ఇద్దరు ఉద్యోగస్తులు పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# టిడిపి కార్యకర్తలకు ప్రశంస పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే



**రావికమతం, జనవరి 1, మేజర్‌న్యూస్:** సూ పరిపాలన పాలనలో ముందడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 13మంది కార్యకర్తలకు ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు ప్రశంస పత్రాలు అందజేశారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సూ పరిపాలన లో ముందడుగు కార్యక్రమంలో అధిష్టానం గుర్తించిన రావికమతం మండలానికి చెందిన 13 మంది కార్యకర్తలను ఎమ్మెల్యే అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ మూడు నెలల క్రితం నిర్వహించిన సూ పరిపాలన లో ముందడుగు ఈ కార్యక్రమంలో అధిష్టానం నిర్దేశించిన సూచనలు తూచా తప్పకుండా పాటించిన కార్యకర్తలను గుర్తించిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పరిపాలన, సామాజిక సమస్యలు, వ్యక్తిగత సమస్యలు ను అధిష్టానం రూపొందించిన ఆన్లైన్ యాప్ లో అప్లోడ్ చేయడంలో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారిని రాష్ట్రవ్యాప్తంగా గుర్తించి సత్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన కొండ నాయుడు, గల్లా నానీబాబు తదితరులు పాల్గొన్నారు.

# నోబుల్ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండరు, డైరీలు ఆవిష్కరణ

**అనకాపల్లి, జనవరి 1, మేజర్‌న్యూస్:** జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడుని నూతన సంవత్సరం సందర్భంగా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అనకాపల్లి జిల్లా బృందం గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండరులు, డైరీలను జిల్లా విద్యాశాఖ అధికారి ఆవిష్కరించి, అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టీవీ రమణ, ఎన్ శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.






## వైసిపి శ్రేణులు అందరికీ ముందస్తుగా ఆంగ్ల నూతన సంవత్సరం శుభాకాంక్షలు




**పార్వతీపురం, జనవరి 1, మేజర్ న్యూస్** : పార్వతీపురం నియోజకవర్గం వైసిపి శ్రేణులకు, అభిమానులకు శ్రేయోభిలాషులకు అందరికీ మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు ముందుగా ఆంగ్ల నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలి అని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు పార్వతీపురం లో గల తన నివాసం నందు రేపు ఉదయం 9:00 గంటల సమయం నుంచి యధావిధిగా అందరికీ అందుబాటులో ఉండటం జరుగుతుందన్నారు.

# పారిశుద్ధ్యానికి ప్రాధాన్యత : ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, జనవరి 1, మేజర్ న్యూస్** : పార్వతీపురం పురపాలక సంఘంలో పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే చంద్ర తెలిపారు. పురపాలక సంఘానికి సమకూర్చిన డంపర్ బిన్ (చెత్త తొట్టెలు) లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాల శుభ్రతతో చక్కటి ఆరోగ్యం సొంతమవుతుందని దానిని గుర్తించి ప్రభుత్వం అనేక స్వచ్ఛత కార్యక్రమాలు చేపడుతుందన్నారు పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యతని ఎమ్మెల్యే పేర్కొన్నారు చెత్తను ఆరు బయట పారేయకుండా చెత్త తొట్టిలో వేస్తే పురపాలకు సిబ్బంది వచ్చి దానిని డంపింగ్ యార్డుకు తరలిస్తారని అప్పుడు పరిసరాలు బాగుంటాయని ఎమ్మెల్యే అన్నారు పురపాలక సంఘంలో చెత్త సేకరణ కూడా మరింత సమర్థవంతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో కమిషనర్ పావని, పుర అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## సీతానగరం ఎస్ఐగా హేమలత బాధ్యతలు స్వీకరణ



**సీతానగరం, జనవరి 1 మేజర్ న్యూస్** : సీతానగరం పోలీస్ స్టేషన్ ఎస్ఐగా ఎం. హేమలత గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇంతవరకు ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన ఎం రాజేష్ కు పార్వతీపురం రూరల్ కు బదిలీ జరిగిన సంగతి తెలిసిందే.బదిలీ జరిగిన ఎస్ఐ రాజేష్ ఆమెకు బాధ్యతలను అప్పగించడంతోపాటు సిబ్బందిని పరిచయంచేశారు. మండలంలోని పలుఅంశాలను వివరించారు. 2023 ట్రైనీ ఎస్ఐగా ఎంపికైన హేమలత 2024లో ట్రైనింగుకువెళ్ళి శిక్షణ పూర్తి చేసుకుని 2025లో పిఎస్ఐగా పనిచేసిన తర్వాత మొదటి పోస్టింగును సీతానగరంలో అప్పగిస్తూ జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఉత్తర్వులు జారీచేయడంతో బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. కొత్త ఏడాదినాడు ఉద్యోగంలో బాధ్యతలుచేపట్టడం ఎంతోఆనందంగా ఉందని,మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం ఉన్నతాధికారుల ఆదేశాలు, సూచనలను పరిగణలోకి తీసుకొని పనిచేస్తానని విలేకరులకు తెలిపారు. పోలీస్ ఉన్నతాధికారులు,ప్రజా ప్రతినిధులు, అధికారులు, మండల ప్రజలు, స్టేషన్ పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలతో మండలంలో పోలీసింగ్ ను నిర్వహిస్తానని తెలిపారు. మండలంలో ఎక్కువగా రాష్ట్రీయ ప్రధానరహదారి ఉండడంతో ప్రమాదాలు నివారణపై ప్రత్యేకదృష్టి సారిస్తానన్నారు. రోడ్డుప్రమాదాలనివారణకు, డ్రంక్ అండ్ డ్రైవ్ నివారణకు, వాహనదారులు హెల్మెట్లు వాడకంపైన, రోడ్ల నియమ నిబంధనలు పాటించే విధముగా తగు చర్యలు తీసుకుంటానన్నారు. అవగాహన కార్యక్రమాలను కూడా పెద్ద ఎత్తున నిర్వహిస్తానని తెలిపారు. రిలీవ్ అయిన ఎస్ఐ రాజేష్ కు,ఆమెకు ఏఎస్ఐ లక్ష్మణరావు, హెచ్సీలు, పోలీస్ కానిస్టేబుల్లు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా ఎస్సైగా జాయిన్ అయిన హేమలతను మండలంలోని పలువురు ప్రముఖులు, అధికారులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా చేరిన హేమలత మండలంలో మొదటి మహిళా ఎస్సై కావడం గమనార్హం.

# గ్రామ"ముస్తాబు" కార్యక్రమం విజయవంతం చేయాలి



**గరుగుబిల్లి, జనవరి 1, మేజర్ న్యూస్** : పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎం ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు మరియు పార్వతీపురం మన్యం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డి ఆర్ డి ఏ ఎం సుధారాణి సూచనలు,సలహాలు మేరకు మండల పరిధిలోని కొంకడివరం గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులతో కలిసి మండల వెలుగు అధికారులు నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు కొంకడివరం గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులతో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకోవడం జరిగిందని మండల వెలుగు ఏపిఎం పెదరెడ్ల అప్పలనాయుడు తెలిపారు.నూతన సంవత్సరం సందర్భంగా మహిళా సంఘాల సభ్యులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మండల వెలుగు ఎపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా మహిళా సంఘాల సభ్యులకు గ్రామ ముస్తాబు మరియు కుటుంబ ముస్తాబు కార్యక్రమం గురించి ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు వివరించారు.గ్రామ ముస్తాబు కార్యక్రమంతో పాటు కుటుంబ ముస్తాబు కార్యక్రమమును విజయవంతం చేయాలని మహిళా సంఘాల సభ్యులను ఏపిఎం అప్పలనాయుడు కోరారు.ఈకార్యక్రమంలో సీసీలు చందాన తిరుపతిరావు, బొంగు రామినాయుడు, వడిశాపు లక్ష్మణరావు, తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియదాసు, వివో ఏ ఓలేటి పావని తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీకి శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, అధికారులు



**గరుగుబిల్లి, జనవరి1, మేజర్ న్యూస్** : నూతన సంవత్సరం సందర్భంగా గురువారం మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ప్రత్యేకంగా తయారు చేసిన పూలబొకేలు, పళ్ళు, స్వీట్లును అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీడీవో గిరడపల్లి పైడితల్లి, మక్కువ ఎంపీడీవో నాలి అర్జునరావు, డిప్యూటీ ఎంపీడీవో ఎల్ గోపాలరావు, సీనియర్ అసిస్టెంట్ పాంద్రంకి శ్రీనివాసరావు,బెంకిలి శ్రీనివాసరావు గుంట్రెడ్డి కృష్ణ ప్రసాద్ అలజంగి శ్రీకాంత్ గంట విజయలక్ష్మి,డాకోజు సూర్య ప్రభాకర్ గంట రామినాయుడు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.అదే విధముగా రావుపల్లి సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్), పిల్లా భుజంగరావు,పల్ల పాపి నాయుడు, గుంట్రెడ్డి శంకర్రావు, గుంట్రెడ్డి అప్పలనాయుడు, పల్ల సాయిరామ్, అల్లు లక్ష్మీనారాయణ, మువ్వల సింహాచలంనాయుడు, పెద్దింటి శ్రీధర్, పెదిరెడ్డి శ్రీనివాసరావు నాయుడు, చింతల మల్లినాయుడు, బోను చంద్రశేఖరరావు, బాణాల సురేష్, తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి,గృహ నిర్మాణ శాఖ ఏఈ వంగపండు అఖిల్ నాయుడు, మరిశర్ల భాస్కరరావు, బొత్స శ్రీరాములునాయుడు(చంద్ర), ఉపాధిహామీ పథకం ఏపీవో మామిడి ఈశ్వరమ్మ,ఈ సి డి తేజేశ్వరరావు, సాంకేతిక సహాయకులు కొట్నాన నిర్మల, ఎం ఉమామహేశ్వరి,మరిశర్ల హరికృష్ణ, క్షేత్ర సహాయకులు నల్ల సూర్యనారాయణ ,మర్రాపు శంకర్రావు,గుంట్రేడ్డి అశోక్, నగిరెడ్డి ఆదినారాయణ, జి దిలీప్ లు శుభాకాంక్షలు తెలియజేశారు.అదే విధంగా మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, సీసీలు చందాన తిరుపతిరావు, బొంగు రామినాయుడు, వడిశాపు లక్ష్మణ రావు, తోయక చంద్రమోహన్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు బంటు అప్పారావు,తిరుపతి భాస్కరరావు, సూరు శ్రీనువాసరావు, రంభ శశిభూషణరావు,నీరస రవికుమార్, అద్దూరి లలితకుమారి,పువ్వల శిరీషలు ఎంపీపీ రామారావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.అదే విధంగా తెలుగుదేశం పార్టీ నాయ కులు అక్కేన రామకృష్ణ, అక్కేన నారాయణరావు,ఏగిరెడ్డి పోలి నాయుడు, ఏగిరెడ్డి సూర్యనారా యణ, తదతరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

### ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన పంచాయతీ కార్యదర్శులు. సచివాలయ సిబ్బంది



**సీతానగరం జనవరి1, మేజర్ న్యూస్** : నూతన సంవత్సరం సందర్భంగా సీతానగరం మండలం పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది పార్వతిపురం నియోజవర్గం ఎమ్మెల్యే బోనెల విజయ చంద్రకు ఏర్పాటుచేసిన వేదిక వద్దకు వెళ్లి పూల బొకేలు, పళ్ళు, స్వీట్లును అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈవో సురేష్ పంచాయతీ కార్యదర్శులు ధనలక్ష్మి, శశిభూషణ్ మురళి కామేశ్వరరావు, ఆదిలక్ష్మి, శ్రీలక్ష్మి లావణ్య. సంతోష్, గౌరీశ్వరి, రవికుమార్.సింహాచలం, మధు, క్రాంతి కుమార్ రోహిణి, సుధారాణి, ఉదయశ్రీ, జోష్న, వెంకటరమణ, మనోహర్, తేజావతి, సూర్య ప్రకాష్, రమేష్, శ్రీనివాసరావుతో పాటు పలువురు పంచాయతీల కార్యదర్శిలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు బేస్

**– ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ వనజ**



**నరసన్నపేట, జనవరి 1, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం యాతపేట, గొట్టిపల్లి గ్రామాల్లో నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం గ్రామంలో బాల్య వివాహాలు వల్ల కలిగే నష్టాలను, చట్టపరమైన నిబంధనలను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. సాయంత్రం పాలతిన్ కవర్ల వల్ల కలిగే నష్టాలను గ్రామస్తులకు వివరించారు. ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ వనజ గురువారం నాటి కార్యక్రమాలును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు . విద్యార్థులు నిర్వహిస్తున్న సేవలు అద్భుతంగా ఉన్నాయని అన్నారు. అనంతరము నూతన సంవత్సర వేడుకలు నిర్వహించి విద్యార్థులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శాంతి హేమ్, పిఓ డిల్లేశ్వరరావు నాగరాజు, అధ్యాపకులు రవికుమార్ పాల్గొన్నారు.

## చిత్ర కవితాపోటీలో టాప్ 20లో రమణబాబు



**నరసన్నపేట, జనవరి 1, మేజర్‌న్యూస్:** "అక్షరం సాహితీ హౌస్" వారు చిత్ర కవితా పోటీ నిర్వహించి ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా విడుదల చేసిన ఫలితాలలో నరసన్నపేటకు చెందిన ఉదంద్రావు రమణబాబు టాప్ 20లో నిలిచి మరోసారి తన సత్తా చాటారు. ఈ సందర్భంగా అక్షరం సాహితీ హౌస్ అడ్మిన్ మహాలక్ష్మి గారు విజేత ప్రశంసా పత్రాన్ని అందజేశారు. రమణబాబు విజయాన్ని పురస్కరించుకుని అక్షరం సాహితీ హౌస్ టీం సభ్యులు, నరసన్నపేటకు చెందిన పలువురు ప్రముఖులు రమణబాబుకు అభినందనలు తెలిపారు.

## నూతన సంవత్సర వేడుకల్లో జిల్లా అధికారులు...



శ్రీకాకుళం జనవరి 1 మేజర్ న్యూస్: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వర రెడ్డి, సంయుక్త కలెక్టర్ ఫార్మాన్ అహ్మద్ ఖాన్, ట్రైనీ కలెక్టర్ పృధ్వీరాజ్, ఆర్డీవోలు, ఇతర అధికారులు.

# ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

**– అందరి సహకారంతో మరింత అభివృద్ధి పథంలో నియోజకవర్గాన్ని తయారు చేసుకుందాం – జనవరి 19 నుంచి 25 వరకు జరిగే రథసప్తమి ఉత్సవాలను ప్రజలందరూ సమిష్టి సహకారంతో వైభవంగా జరుపుకుందాం – అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగేందుకు నిరంతర కృషి – శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రజలకు, ముఖ్యంగా శ్రీకాకుళం నియోజకవర్గ ప్రజానీకానికి, అధికార యంత్రాంగానికి – 2026 నూతన ఆంగ్ల సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు**



**శ్రీకాకుళం, జనవరి 1, మేజర్‌న్యూస్:** 2026 నూతన సంవత్సరం శుభ సందర్భంగా అన్ని ప్రజలకు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో శ్రీకాకుళం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు ప్రజలందరి సహకారంతో కృషి చేస్తానని, దీర్ఘకాలిక పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేసేందుకు విచ్చేస్తానని, ఏడు రోజులు నిర్వహించనున్న అరసవెల్లి రథసప్తమి ఉత్సవాలను ప్రజలందరూ సహకారంతో వైభవంగా జరుపుకుందామని, వీరప్రాంతం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, మత్స్యకారుల జీవనోపానికి ఫిషింగ్ హార్బర్, జెట్టి నిర్మాణం చేపట్టనున్నట్లు తెలియజేశారు. పెద్ద ఎత్తున రహదారులు , కాలువలు నిర్మించి మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తానని, అక్కడ వర్గాల వారికి సమన్యాయం జరిగే విధంగా, తమ సమాజ స్థాపనకు నిరంతరం కృషి చేస్తానని, నైతిక విలువలో ప్రమాణాలతో యువతకు మరింత అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి వారి బంగారు భవిష్యత్తుకు డాక్టర్ వేద్దామని, మహిళా సంరక్షణకు, ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని, ప్రశాంత శ్రీకాకుళం ఉండే విధంగా ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించి చైతన్యపరిచి వ్యవస్థలను బలోపేతం చేద్దామని, గార మండలం శ్రీకాకుళం రూరల్ మండలం, శ్రీకాకుళం నగర కార్పొరేషన్ పరిధిలో తాగునీరు, సాగునీరుకి, పరిసరాల పరిశుభ్రతకు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రహదారుల విస్తరణ, కాలుష్య నివారణకు చర్యలు,, నిరంతర విద్యుత్, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, వసతి గ్రహాలలో మౌలిక సదుపాయాలు, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, క్రీడాభివృద్ధి, తదితర అనేక అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో, ఆదర్శ పరిపాలనకు నిర్వచనం గా తీర్చిదిద్దుకునేందుకు ప్రజలందరి సహకారంతో ముందుకు వెళ్దామని తెలిపారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు




**జలుమూరు, జనవరి 1, మేజర్‌న్యూస్:** జలుమూరు మండల విద్యాశాఖ అధికారులు, సిబ్బంది స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తికి నూతన సంవత్సర సందర్భంగా, ఆయనకు పుష్పగుచ్ఛములతో శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎంపీడీవో బి చిన్నమ్మడుకు, స్థానిక ఎమ్మార్వో జే రామారావుకు మండల విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, వివిధ శాఖలకు చెందిన అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## దేశం నేత లోతుగెద్దకు శుభాకాంక్షలు వెల్లువకొత్తూరు



**కొత్తూరు, జనవరి 01, మేజర్‌న్యూస్:** మండల పరిషత్ నేత దేశం నాయకులు లోతుగెద్ద తులసీ వర ప్రసాదరావు కు న్యూ ఇయర్ శుభాకాంక్షలు చెప్పేందుకు నాయకులు కార్యకర్తలు అభిమానులు, ప్రభుత్వ ఉద్యోగులు వెల్లు విరిశారు. ఎప్పుడు లేనివిధంగా శుభాకాంక్షలు చెప్పేందుకు పోటీ పడ్డారు.మండల స్థాయి ఉద్యోగులు, సచివాలయం సిబ్బంది ఉదయానికే శుభాకాంక్షలు తెలియజేశారు. లోతుగెద్దకు శుభాకాంక్షలు చెప్పేందుకు వివిధ గ్రామాలనుండి వచ్చిన వారి తాకిడి గత ఏడాది కంటే ఎక్కువ కావడం విశేషం.తనపై ఎంతో ఆధారాభిమానాల శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చిన వారి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తులసీ వర ప్రసాదరావు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరం ప్రజల జీవితాల్లో ఆరోగ్యం, పాడిపంటలుఆనందం, ఆశలు నెరవేరాలని ఆయన ఈ సందర్భం గా ఆకాంక్షించారు.

## నూతన సంవత్సర వేడుకలలో ఎమ్మెల్యే

**– తెలుగు యువత ఆధ్వర్యంలో శుభాకాంక్షలు**




**నరసన్నపేట, జనవరి 1, మేజర్‌న్యూస్:** నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ నలుమూలల నుండి ప్రజలు, అధికారులు, ఉద్యోగులు శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు తరలివచ్చారు. మబగాం వీధులలో జన సందోహం భారీగా పెరిగింది. వచ్చిన వారందరికీ భోజన ఏర్పాట్లు చేశారు. పోలీసులు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించారు. నరసన్నపేట నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు రావాడ గణపతి ఆధ్వర్యంలో యూత్ సభ్యులు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి దంపతులకు, నియోజకవర్గ సమన్వయ శ్రీమతి బగ్గు అర్చన కు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## మండల వైసీపీ నేత చింతాడకు శుభాకాంక్షలు



**కొత్తూరు, జనవరి 01, మేజర్‌న్యూస్:** మండల వైసీపీ సీనియర్ నేత కోపరేటివ్ సొసైటీ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ కు మండలానికి చెందిన వైసీపీ నేతలు ఆయన స్వగ్రామంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మెట్టూరు పరిసర ప్రాంతాల నుండి వచ్చిన నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం ఆయన వైసీపీ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం తర్వాత మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు.

## వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

**- జిల్లా ఇంటర్ బోర్డు విద్యాధికారి వినోద్ బాబు**



**దేవరాపల్లి, జనవరి 1, మేజర్‌న్యూస్:** జిల్లా పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ సెకండియర్‌లో 2,862 మంది, ఫస్ట్ ఇయర్‌లో 3,261 మంది విద్యార్థులు రానున్న ఇంటర్ పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సిద్ధమవుతున్నారని జిల్లా ఇంటర్ బోర్డు విద్యాధికారి ఎం. వినోద్ బాబు తెలిపారు. దేవరాపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన ఆయన, విలేకరులతో మాట్లాడుతూ... 2026 సంకల్పం కార్యక్రమం ద్వారా అదనపు తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతిరోజూ పరీక్షలు నిర్వహించి, వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామన్నారు. ఫిబ్రవరి 23 నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభమవనున్న నేపథ్యంలో విద్యార్థులు ద ృష్టి చెదరనీయకుండా చదువుపై కేంద్రీకరించాలని సూచించారు. జనవరి 21 నుంచి మానవతా విలువలపై పరీక్షలు, ఫిబ్రవరి 1 నుంచి 10 వరకు ప్రాక్టికల్స్ నిర్వహించనున్నట్లు తెలిపారు. శతశాతం ఉత్తీర్?తే లక్ష్యంగా జిల్లాకలెక్టర్ విజయ్ క ృష?న్ ప్రతి మంగళవారం వెబ్‌ఎక్స్ ద్వారా కళాశాల ప్రిన్సిపాళ్లతో సమీక్షలు నిర్వహిస్తున్నారని వివరించారు. కళాశాలల మౌలిక వసతుల అభి వ ృద్ధికి 'దోనార్ యాప్' ద్వారా ప్రతిపాదనలు పంపించగా, ప్రతి కాలేజీ నుంచి రూ.20 లక్షల నుంచి రూ.80 లక్షల వరకు అవసరాలను నమోదు చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో సరిపడా అధ్యాపక సిబ్బంది అందుబాటులో ఉన్నారని, ఎంసెట్-నీట్ కోచింగ్ భాగంగా ప్రతి శనివారం ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సైన్స్ అధ్యాపకుల కోసం యలమంచిలి జూనియర్ కళాశాలలో ప్రతి శనివారం ఓరియంటేషన్ క్లాసులు నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రతి విద్యార్థిపై అధ్యాపకులు ఏ, బి, సి గ్రేడింగ్ విధానం అమలు చేసి, సి గ్రేడ్‌లో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తు ద ృష్ట్యా అందరూ సమిష్టిగా క ృషి చేయాలని డీఐఈఓ వినోద్ బాబు పిలుపునిచ్చారు.

## పిఆర్‌టియు క్యాలెండర్లు డైరీలు ఆవిష్కరించిన ఎంఈఓ రాంబాబు



**నర్సీపట్నం, జనవరి 1, మేజర్‌న్యూస్:** పి ఆర్ టి యు కొయ్యూరు మండల శాఖ ఆధ్వర్యంలో నర్సీపట్నంలో ఎంఈఓ వన్. ఎల్ రాంబాబు కు ఉపాధ్యాయులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఎంఈఓ చేతుల మీదుగా డైరీలు, క్యాలెండర్లు, పాకెట్ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఉమ్మడి జిల్లాల కన్వీనర్ మరియు రాష్ట్ర ఆడిట్ కమిటీ చైర్మన్ డిజి నాద్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేంపాటి తలుపులు , జనరల్ సెక్రెటరీ గోర పంతులు, గౌరవ అధ్యక్షులు కుంచె మురళి , జిల్లా కార్యవర్గ సభ్యులు లకే సురేష్ కుమార్ , మహిళా అధ్యక్షురాలు ఎస్ సుభద్రమ్మ , మహిళా ప్రధాన కార్యదర్శి కే వాసంతి ,మండల కార్యదర్శులు ఈ సతీష్ , కే సత్తిబాబు , గోపాలకృష్ణగారు, ఎల్ శ్రీనివాస్ , వై నాయుడు బాబు , ఎల్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## డీవీఎంసీ సభ్యునిగా మొసలి పైడిరాజు నియామకం




**దేవరాపల్లి, జనవరి 1, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎస్సీ ఎస్టీ డిస్ట్రిక్ట్ విజిలెన్స్ మోనిటరింగ్ (డివిఎంసి) సభ్యునిగా మొసలి పైడిరాజు ఎంపికయ్యారు. ఈ మేరకు అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ విజయ్ కృష్ణన్ చేతుల మీదగా ఉత్తర్వులు అందుకున్నారు. ఎస్సీ ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారానికి, వారి హక్కులు విధులు పై అవగాహన కల్పించడానికి, వారి అభివృద్ధికి డివిఎంసి కృషి చేస్తుంది. డివిఎంసి కి చైర్మన్ గా జిల్లా కలెక్టర్ ఉంటారు. ఇందులో ఎస్సీ ఎస్టీ వర్గాల నుండి ఐదుగురు ఎన్జీవోల నుండి ముగ్గురు, మొత్తం ఎనిమిది మంది సభ్యులుగా ఉంటారు. డివిఎంసి సభ్యునిగా మొసలి పైడిరాజు ను నియమించడం పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మొసలి పైడిరాజు మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ ఎస్టీ వర్గాల అభివృద్ధికి, వారి హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## ఎంపీ, ఎమ్మెల్యేలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువ



**దేవరాపల్లి, జనవరి 1, మేజర్‌న్యూస్:** అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి వి జి కుమార్ లకు మండల కూటమి శ్రేణులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వీరిని ఆయా ప్రాంతాలలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేలతో సత్కరించి ఘనంగా నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలను కలిసిన వారిలో దేవరాపల్లి మండల టిడిపి మాజీ అధ్యక్షులు, రావికమతం మండల పరిశీలకులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, బీసీ సెల్ అధ్యక్షుడు కర్రి నాయుడు, కాశీపురం సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి, పెంటకోట అప్పలనాయుడు, శ్రీరామ్మూర్తి, గొర్లె దేముళ్ళు, తమటపు ప్రసాద్, తేడా చిన్నారావు, సిహెచ్ బాబ్జి తదితరులు ఉన్నారు.

## కింజరాపు అభిమానులకు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**కోటబొమ్మాళి, జనవరి 1, మేజర్‌న్యూస్:** 2026 ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపేందుకు జిల్లా నుంచి కాక రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసి నిండు మనసుతో ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపేందుకు మా స్వగ్రామం నిమ్మాడ వచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కింజరాపు కుటుంబం తరపున, వ్యక్తిగతంగా, ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్ ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అభివృద్ధే లక్ష్యం: కేంద్ర, రాష్ట్ర మంత్రులుజిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడమే తమ ప్రధాన లక్ష్యమని కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కింజరాపు రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాలకు తొలి ప్రాధాన్యత ఇస్తూ యువతకు అవకాశాలు కల్పించడం, పేదల జీవితాల్లో మార్పు తీసుకురావడం కోసం కృషి చేస్తామని వెల్లడించారు. ప్రజల సహకారంతో జిల్లా అభివృద్ధిని వేగవంతం చేస్తామని తెలిపారు.

## సొంత డబ్బులతో రోడ్డు వేయించిన వైసిపి నేత



**సంతబొమ్మాళి, జనవరి 1, మేజర్‌న్యూస్:** మండలంలోఉమిలాడ పంచాయతీ పెద్దకొవిరిపేట గ్రామంలో పెద్దమ్మతల్లి ఆలయంకు వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కెళ్ళి జగన్నాయకులు సొంత డబ్బులతో బుధవారం గ్రావెల్ రోడ్డు వేయించారు. ఆలయానికి రోడ్డు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరగా, వెంటనే 300 మీటర్స్ గ్రావెల్ రోడ్డును కెళ్లి జగన్నాయకులు సొంత డబ్బులతో వేయించుటకు నిర్ణయం తీసుకున్నారు. దీంతో రోడ్డు నిర్మాణాన్ని వార్డు మెంబెర్ కొయిరి రామారావు చేతుల మీద కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమం కు గణగళ్ల గురుమూర్తి, సూరాడ సుభాష్ తదితరులు హాజరు అయ్యారు.

## జన సైనికుడు కుటుంబానికి ఆర్థిక సహాయం



**దేవరాపల్లి, జనవరి 1, మేజర్‌న్యూస్:** మండలంలోని బొడ్డపాడు గ్రామంలో జనసేన పార్టీ కార్యకర్త మొసలి చంటి తండ్రి ఇటీవలే మరణించడంతో జనసేన నాయకులు చంటి కుటుంబాన్ని ఆర్థిక సాయం అందించి ఆదుకున్నారు.బొడ్డపాడు గ్రామంలో గురువారం జరిగిన చంటి తండ్రి పెద్దకర్మ కార్యక్రమంలో జనసేన పార్టీ దేవరాపల్లి మండల అధ్యక్షులు గొర్రుపోటు రామ్మూర్తి నాయుడు పాల్గొని 5 వేలు రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రామ్ చరణ్, ప్రధాన కార్యదర్శి దుర్గారావు, తెనుగుపూడి గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు మహేష్ , బొడ్డపాడు గ్రామ తెలుగుదేశం నాయకులు తమ్మయ్య , జనసేన నాయకులు సన్యాసిరావు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## పీ ఆర్ టీ యూ క్యాలెండర్ ఆవిష్కరణ



**అరకులోయ, జనవరి 1, మేజర్‌న్యూస్:** అరకులోయ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పీ ఆర్ టీ యూ క్యాలెండర్, డైరీ ని మండల విద్యాశాఖ అధికారి వంతల.త్రినాధరావు ఆవిష్కరించారు.పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు డి.పోతురాజు,ప్రధాన కార్యదర్శి కె.జగన్నాథం ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి వంతల. త్రినాధరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలోని విద్యార్థినీ, విద్యార్థులను విద్యాభ్యాసంలో ప్రతిభావంతులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు తమ వంతు కృషి చేయాలన్నారు.అనంతరం ఎంఈఓ ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా పి ఆర్ టి యు ప్రధాన కార్యదర్శి పి.సూర్యప్రకాష్,మండల నాయకులు రమేష్, భీమరాజు, చిన్నబాబు, పోలన్న, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**ఆమదాలవలస, జనవరి 1, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణంలో ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ కార్యాలయం వద్ద గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఎమ్మెల్యే రవికుమార్ కు శుభాకాంక్షలు తెలియజేసేందుకు జిల్లా, నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులు చేరుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం కూన రవికుమార్ పార్టీ శ్రేణులు, ప్రజలతో కలిసి శుభాకాంక్షలు పరస్పరం పంచుకున్నారు. ప్రతి ఒక్కరికి నూతన సంవత్సరంలో మంచి జరగాలని కోరారు. రవికుమార్ మాట్లాడుతూ,"ప్రజల ప్రేమ, అభిమానం, ఆశీర్వాదాలే నా బలం. నూతన సంవత్సరం ఆమదాలవలస నియోజకవర్గ ప్రజల జీవితాల్లో మరింత అభివృద్ధి, సుభిక్షం తీసుకురావాలి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా నిరంతరం కృషి చేస్తాం. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజా సమస్యల పరిష్కారమే మార్గదర్శకంగా ముందుకు సాగుతాం" అని స్పష్టం చేశారు.అదేవిధంగా తెలుగుదేశం పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడంలో కార్యకర్తల పాత్ర కీలకమని, పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా కల్లుగీత కార్మికుల శాశ్వత అధ్యక్షుడు గన్నయ్య మృతి



**నరసన్నపేట, జనవరి 1, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం, జమ్ము గ్రామానికి చెందిన టెంక గన్నయ్య మృతి జిల్లాలోని కల్లుగీత కార్మికులకు తీరని లోటని నరసన్నపేట నియోజకవర్గ శ్రీశైన సంఘ ప్రతినిధి, టీ.వీ. చంద్రమోహన్ దేవ్ అన్నారు. జిల్లా కల్లు గీత కార్మికుల సొసైటీ శాశ్వత అధ్యక్షునిగా, నరసన్నపేట కల్లు గీత సంఘానికి సుమారు 40 సంవత్సరాలు అధ్యక్షునిగా బాధ్యతలు వహించారు అలాగే సీనియర్ రాజకీయ నాయకునిగా గన్నయ్య పలు సేవలందించారు. మృతి చెందిన గన్నయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, భగవంతుని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులు అందరికీ దేవ్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## డీఈఓ ను శుభాకాంక్షలు తెలిపిన పిఆర్టియు నాయకులు



**డుంబ్రిగుడ, జనవరి 01, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో గురువారం సందర్శించిన డీఈఓ రామకృష్ణకు స్థానిక ఎంఈఓ 2 జి గేన్ను, పిఆర్టియు ఉపాధ్యాయ సంఘం నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం ఆయనకు శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఈ ఏడాది గిరి విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు పాటుపడాలని ఆయన సూచించారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో గిరి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు ఏ చిన్ని బాబు, కార్యదర్శి పోలన్న, నాయకులు ఎస్ రాజు, టి రాజు, ఏ కిరణ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గిరి నేతల క్యాంప్ కార్యాలయాల్లో న్యూ ఇయర్ సందడి



**అరకులోయ, జనవరి 1, మేజర్‌న్యూస్:** గిరిజన ప్రజా ప్రతినిధుల క్యాంప్ కార్యాలయాల్లో నూతన సంవత్సర సంబరాల సందడి నెలకొంది.అరకు లోయ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం,ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్నుదొర క్యాంప్ కార్యాలయాల్లో,గద్యగుడ గ్రామంలోని ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా.రవిబాబు ఫామ్ హౌస్ లో కొత్త సంవత్సర వేడుకలను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు.గిరిజన నేతల క్యాంపు కార్యాలయాలు,పామ్ హౌస్ లలో నియోజకవర్గం పరిధిలోని నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు,విద్యార్థులు, గిరిజనులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఆ ప్రాంతమంతా కిటకిటలాడాయి.న్యూ ఇయర్ ను పురస్కరించుకొని నాయకులకు పుష్పగుచ్చాలు, పండ్లు,మిఠాయిలు అందజేసి అందరూ శుభాకాంక్షలు తెలిపారు.నూతన సంవత్సరం సందర్భంగా గద్యగుడ పామ్ హౌస్ లో ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా.రవిబాబును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,వ్యాపారులు, పాత్రికేయులు ఘనంగా సన్మానించారు.తమ అభిమాన నాయకుడు ఎమ్మెల్సీ కు వర్తక సంఘం కార్యనిర్వాహక సభ్యులు కొల్లా.రమేష్ బాబు,కాపుగంటి.కృష్ణారావు, కలియ సాహు,నాగరాజు, సూర్యనారాయణ,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాంగి. చిన్నారావు,దురియా.ఆనంద్ కుమార్,గుడివాడ.ప్రకాశరావు, పాత్రికేయులు ఎల్బీ. వెంకటేశ్వరరావు,దురియా. గోవర్ధన్,దురియా.ప్రశాంత్ శాలువా కప్పి సత్కరించి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా. రవిబాబు మాట్లాడుతూ తీపి కబుర్లు చెప్పారు. అంతకుముందు వ్యాపారులు ఎమ్మెల్యే,ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ కు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు చెప్పారు.

## మాజీ ఎమ్మెల్యే కలమట కార్యాలయానికి కొత్త కళ

### – ఊహించిన కంటే పెద్ద ఎత్తున సందర్శకుల తాకిడి



**కొత్తూరు, జనవరి 01, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు పాతపట్నం మాజీ శాసన సభ్యులు కలమట వెంకటరమణ మాతల క్యాంపు కార్యాలయం నూతన సంవత్సరం వేళ ఎప్పుడూ లేనివిధంగా న్యూ ఇయర్ వేళ పెద్ద ఎత్తున తరలి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కళకళ లాడింది. నియోజకవర్గం పరిధిలో గల ఐదు మండలాల నుండి కార్యకర్తలు చెప్పేందుకు ఆయన స్వగ్రామం మాతల చేరుకొని శుభాకాంక్షలు తెలియ జేశారు. ఇంత వరకు స్థబ్దత గా ఉన్న కార్యాలయం దేశం క్యాడర్ తో కళకళ లాడింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరం కలసి కట్టుగా పనిచేసి నియోజకవర్గం అభివృద్ధికి కృషిచేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలమట సాగర్ పాల్గొన్నారు.

## పార్టీ నేతలుకు అభిమానుల కొత్త సంవత్సర సందడి



**ఆమదాలవలస, జనవరి 1, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పార్టీ నేతల నివాస గృహాల వద్ద గురువారం సందడి వాతావరణం నెలకొంది. నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, యువ నాయకులు తమ్మినేని చిరంజీవినాగ్ కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. దీంతో తమ్మినేని నివాసం వద్ద అభిమానుల కోలాహలం కనిపించింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి నివాసం వద్ద నూతన సంవత్సరం సందడి కనబడింది. నాలుగు మండలాలకు చెందిన పార్టీ అభిమానులు తరలివచ్చి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమదాలవలస మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్ తమ్మినేని గీతా విద్యాసాగర్ ఇంటి వద్ద కూడా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా అభిమానుల మధ్య నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు అభిమానులు తన అభిమాన నాయకురాలకు బొకేలు అందజేసి కొత్త సంవత్సర వేడుకలు సందర్భంగా గ్రీటింగులు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వైయస్సార్సీపి కార్యాలయం వద్ద ఆముదాలవలస నియోజకవర్గ ఇన్చార్జి చింతాడ రవికుమార్ కు పార్టీ నాయకులు కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఏడాది అంతా మంచే జరగాలని కోరారు. మొత్తం మీద నాయకులు నూతన సంవత్సర వేడుకల్లో సందడి చేశారు. జనసేన కార్యాలయం వద్ద ఆముదాలవలస నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహన్ కు జనసేన కార్యకర్తలు నాయకులు బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్ఆర్సిపి నాయకులు కోట గోవిందరావుకు ఆమదాసు పట్టణంలో తన కార్యాలయంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున చేరుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. తొగరాం గ్రామంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ కు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అంతా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్రావలస మండల ఎంపీపీ తమ్మినేని శారద ఇంటి వద్ద నూతన సంవత్సర సందడి నెలకొంది. నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జడ్పిటిసి సభ్యుడు బెండి గోవిందరావు ఇంటి వద్ద వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరం వేడుకలను తమ నాయకులు మధ్య అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన సువ్వారి గాంధీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ సందడి చేశారు.

# నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



**నర్సీపట్నం, జనవరి 1, మేజర్‌న్యూస్:** నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి, జనసేన పార్టీ ఆవిర్భావానికి ప్రతీకగా జనసేన జెండా రంగుల్లో కేక్‌ను కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం పార్టీ శ్రేణులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యత. నూతన సంవత్సరం ప్రజాసేవకు మరింత శక్తినివ్వాలన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలో జనసేనను మరింత బలోపేతం చేస్తామన్నారు. యువత, రైతులు, కార్మికుల సమస్యల పరిష్కారమే జనసేన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, మండల స్థాయి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నేటి నుంచి నూతనపట్టాదార్ పాస్ బుక్స్ పంపిణీ

## : తహసిల్దార్ ఆనందరావు



**అనకాపల్లి, జనవరి 1, మేజర్‌న్యూస్:** మండలంలో శుక్రవారం నుంచి పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ జి.ఆనందరావు తెలిపారు. రీ సర్వే పూర్తయిన 17 గ్రామాలకు 10,815 పట్టాదారు పాసుపుస్తకాలను ప్రభుత్వం మంజూరు చేసిందని, ఆ పుస్తకాల పంపిణీని ఈనెల 2 నుంచి 9వ తేది వరకు రెండు టీములగా ఏర్పడి గ్రామాల వారీగా గ్రామ సభలు నిర్వహించి పంపిణీ చేస్తామని అన్నారు. రెండవ తేది ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మారేడుపూడి అగ్రహారం, గోపాలపురం గ్రామాలు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు గొలగాం, సీహెచ్ ఎన్ అగ్రహారం గ్రామాలు, 3న ఉదయం శంకరం, మార్టూరు, మధ్యాహ్నం మాకవరం, భట్లపూడి, 5న ఉదయం పీఎస్ పాలెం, అల్లుఖానుడిపాలెం, మధ్యాహ్నం ఊడేరు, 6న ఉదయం బవులవాడ, మధ్యాహ్నం సీతానగరం, 7న ఉదయం మెట్టపాలెం, మధ్యాహ్నం జగన్నాథపురం, 8న ఉదయం కూండ్రం, మధ్యాహ్నం కుంచంగి, 9న ఉదయం వేట జంగాలపాలెం, వెంకుపాలెం, మధ్యాహ్నం పిసినికాడ గ్రామాల్లో పంపిణీ చేయనున్నామన్నారు.

# వసతిగృహం విద్యార్థులతో నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ విజయకృష్ణన్



**సబ్బవరం, జనవరి 1, మేజర్‌న్యూస్:** స్థానిక డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకులం వసతి గృహం సందర్శించి, నూతన సంవత్సరం సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి విద్యార్థులతో కేక్ కట్ చేయించి సంబరాలు జరుపుకున్న జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్.

# స్పీకర్ అయ్యన్నకు నూతన సంవత్సర శుభాకాంక్షలు





## – తెలిపిన ఎంపీ సీఎం రమేష్, పలువురు ప్రముఖులు



**నర్సీపట్నం, జనవరి 1, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు నివాసం లో గురువారం ఉదయం నుండి జనసంద్రంగా మారింది. 2026 ఆగమనాన్ని పురస్కరించుకుని స్పీకర్ కు శుభాకాంక్షలు తెలిపేందుకు పలువురు ప్రముఖులు, అధికారులు తరలివచ్చారు. అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సి.ఎం. రమేష్ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన స్పీకర్ కు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు, ఉదయం నుంచే వివిధ శాఖలకు చెందిన అధికారులు, పార్టీ ముఖ్య నాయకులు స్పీకర్ నివాసానికి చేరుకున్నారు. వీరిలో అనకాపల్లి జిల్లా పార్లమెంటరీ టీడీపీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు, జడ్పీటీసీ రమణమ్మతో పాటు, అధికారులైన జడ్పీ సీఈవో నారాయణమూర్తి, ఆర్డీవో వి.వి. రమణ, డీఎస్పీ శ్రీనివాసరావు, నర్సీపట్నం తహసీల్దార్ రామారావు . మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ రమేష్. వెంకటరావు స్పీకర్ గారిని కలిసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు మరియు సామాన్య ప్రజలు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి తమ అభిమాన నేత ఆశీస్సులు తీసుకున్నారు. సందర్శకుల రాకతో స్పీకర్ నివాసంలో పండుగ వాతావరణం నెలకొంది. వచ్చిన వారందరినీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పలకరిస్తూ, ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# విశాఖ రేంజ్ ఐజీగా బాధ్యతలు స్వీకరించిన గోపినాథ్ జట్టి

## - పదోన్నతి అనంతరం బాధ్యతల స్వీకారం

## - శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి



**శ్రీకాకుళం, జనవరి 1, మేజర్‌న్యూస్:** ఇంతకు ముందు విశాఖపట్నం రేంజ్ డీఐజీగా విధులు నిర్వహించిన గోపినాథ్ జట్టి, పదోన్నతి అనంతరం గురువారం ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజీపీ)గా విశాఖ రేంజ్ బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు. రేంజ్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన అనంతరం, పోలీసు అధికారులతో కలిసి నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు. శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ :ఐజీగా బాధ్యతలు స్వీకరించిన గోపినాథ్ జట్టి ని శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి, గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఐజీ పూల మొక్కలు (ఝుజూశ్రీఅఅస్త్రం) అందజేసి, నూతన సంవత్సరంతో పాటు పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఐజీ గోపినాథ్ జట్టి, మాట్లాడుతూ, విశాఖ రేంజ్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు, నేర నియంత్రణకు అధిక ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. పోలీసు యంత్రాంగం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే విధంగా పనిచేస్తుందని పేర్కొన్నారు.

# ఎంపీపీ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**దేవరాపల్లి, జనవరి 1, మేజర్‌న్యూస్:** దేవరాపల్లి ఎంపీపీ చింతల బుల్లి లక్ష్మీ, జడ్పీటీసీ కర్రి సత్యం కు గురువారం పలువురు నాయకులు, అధికారులు పుష్పగుచ్చాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎంవి సువర్ణ రాజు, ఎంపీడీవో కార్యాలయ పర్యవేక్షణ అధికారి లక్ష్మీనారాయణ, పలువురు ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే మండలంలోని వైసీపీ నాయకులు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బి. కింతాడ సర్పంచ్ బూరె బాబురావు, కొత్తపెంట, ఎం. అలమండ, రైవాడ సర్పంచులు రొంగలి వెంకటరావు, దాడి జగన్, చల్లా లక్ష్మీనాయుడు తో పలువురు వైసీపీ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# సాంప్రదాయ బద్ధంగా మేలుకొలుపు ఉత్సవం




నరసన్నపేట, జనవరి 1, మేజర్‌న్యూస్: నరసన్నపేట మండలం అదవి నారాయణ వలస గ్రామానికి చెందిన అభయ ఆంజనేయ భజన బృందం ఆధ్వర్యంలో ధనుర్మాస ప్రారంభం నుండి నరసన్నపేట పట్టణంలో ప్రతిరోజు ఉదయం 4:30 గంటల నుండి మేలుకొలుపు ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. జనవరి 1 ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం మబగాం పురవీధుల్లో మేలుకొనుపోత్సవాన్ని నిర్వహించి శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి స్వగృహం వద్ద మంగళహారతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరము ఎమ్మెల్యే దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సనాతన హిందూ సాంప్రదాయాన్ని ప్రచారం చేయడంలో తమదైన శైలిలో మేలుకొలుపు ఉత్సవాన్ని ఈ భజన బృంద సభ్యులు ముందుకు తీసుకెళ్తున్నారు. శిమ్మ లక్ష్మణరావు ఆధ్వర్యంలో గత కొన్ని ఏళ్ల నుండి నిర్వహిస్తున్న ఈ మేలుకొలుపు అనంతరము గ్రామంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది.

# కలెక్టరేట్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**– జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు**



విశాఖపట్నం, జనవరి 01, మేజర్‌న్యూస్: విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్‌లో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ కలెక్టరేట్ సిబ్బందితో కలిసి కొత్త సంవత్సరం వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2026 సంవత్సరం జిల్లాకు అన్ని రంగాల్లో పురోగతి తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది సమష్టిగా పనిచేయాలని సూచించారు. బాధ్యతాయుత పాలన, పారదర్శకత, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.వేడుకలలో ప్రత్యేక ఉప కలెక్టర్లు, వివిధ విభాగాల జిల్లాస్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొని పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఆనందోత్సాహాలతో వేడుకలను ముగించారు.ఏనూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ను పలువురు ఉన్నతాధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్చాలకు బదులుగా విద్యార్థులకు ఉపయోగపడేలా పుస్తకాలు, పెన్నులు, సంజీవని నిధికి చెక్కులు అందజేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో జాయింట్ కలెక్టర్, జీవీఎంసీ కమిషనర్, వీఎంఆర్డీఏ కమిషనర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పలు సంస్థల ప్రతినిధులు, న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# హైదరాబాద్‌లో ఒంగ్రుజోల గ్రామస్తులతో నూతన వేడుకలు

**– ఎంపిహెచ్ దవలపర్స్ అధినేత బామిడి రాజు వేడుకలు**



కొత్తూరు, జనవరి 01, మేజర్‌న్యూస్: హైదరాబాద్ లో జీవన భృతి కోసం వెళ్లిన వారు, ఉద్యోగాలు రీత్యా హైదరాబాద్ లో ఉన్నవారి తో కలసి యం పి హెచ్ దవలపర్స్ అధినేత బామిడి రాజు న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. గత కొంతకాలం నుండి హైదరాబాద్ లో ఉంటున్న వారి వివారాలు సేకరించి వారందరిని ఒకే దగ్గర కలుసు కొన్నట్లు యం పి హెచ్ దవలపర్స్ అధినేత కృషి చేసి వారందరి తో నూతన సంవత్సరం వేడుకలు జరుపుకొన్నారు. వారి స్వగ్రామానికి చెందిన వారందరితో వేడుకలు జరుపు కోవడం సంతోషం గా ఉందని , గ్రామంలో చిన్న నాటి జ్ఞాపకాలు ఒకసారి వారితో పంచు కొన్నారు. ఈ విషయాన్ని ఎంపిహెచ్ దవలపర్స్ అధినేత బామిడి రాజు ఒంగ్రుజోల గ్రామానికి హనుమాన్ యూత్ సభ్యులకు తెలియ జేశారు.

# సంజీవని నిధి'కి రూ.8.22 లక్షల స్వచ్ఛంద విరాళాలు

**– జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**



విశాఖపట్నం, జనవరి 01, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరం 2026 సందర్భంగా గత నాలుగు సంవత్సరాలుగా కొనసాగుతున్న సంప్రదాయాన్ని కొనసాగిస్తూ "సంజీవని నిధి జిల్లా సహాయ నిధి"కి స్వచ్ఛంద విరాళాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ చేసిన విజ్ఞప్తికి జిల్లా వ్యాప్తంగా విశేష స్పందన లభించింది.ఈ పిలుపునకు స్పందనగా వివిధ ప్రభుత్వ శాఖలు, ఉద్యోగులు, సంఘాలు, శ్రేయోభిలాషులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజల సామాజిక బాధ్యతాభావానికి ఇది నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.పశుసంవర్ధక శాఖ, విశాఖపట్నం నుంచి రూ.85,000/-, ఏపీ రెవెన్యూ సర్వీసెస్, విశాఖపట్నం నుంచి రూ.50,000/-, రెవెన్యూ హౌస్ బిల్డింగ్ సొసైటీ నుంచి రూ.50,000/-, విద్యాశాఖ, విశాఖపట్నం నుంచి రూ.50,000/- విరాళాలుగా అందినట్లు వివరించారు.ఇవే కాకుండా అనేక మంది అధికారులు, ఉద్యోగులు, సంఘాలు, వ్యక్తుల నుంచి కూడా స్వచ్ఛందంగా విరాళాలు అందినట్లు తెలిపారు. మొత్తం మీద రూ.8,22,292/- (రూపాయలు ఎనిమిది లక్షల ఇరవై రెండు వేల రెండువందల తొంభై రెండు మాత్రమే) విరాళాలుగా అందినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమిష్టి సహకారం జిల్లాలోని నిరుపేదలు, ఆపదలో ఉన్న కుటుంబాలకు సకాలంలో సహాయం అందించడంలో కీలకంగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు.

# బంగారు ప్రియులకు శుభవార్త



విశాఖపట్నం, జనవరి 1, మేజర్‌న్యూస్: నూతన సంవత్సరం బంగారం వెండి ధరలు తాత్కాలికంగా తగ్గవచ్చని ప్రముఖ వాస్తు జ్యోతిష్యులు లక్కోజు శివరామ తెలిపారు. జ్యోతిష్య శాస్త్రంలోని నవగ్రహాల సంచారం గోచారం పరిశీలన చేయగా బంగారం ధరలు కొంత తగ్గి హెచ్చుతగ్గులు ఉండవచ్చని, గత సంవత్సరం సెప్టెంబర్ అక్టోబర్ నెలలో బంగారం వెండి ధరలు తాత్కాలికంగా తగ్గుతాయని సూర్య దినపత్రిక ద్వారా చెప్పినట్లు ఆయన గుర్తు చేస్తూ అంతకుముందు 14000 పైగా పెరిగిన బంగారం 13 వేలకు తగ్గిందని, 2025 డిసెంబర్ నెలలో 14 వేలకు పైగా పెరిగిన బంగారం ఈ నెలలో తాత్కాలింగా తగ్గవచ్చునని ఆయన అంచనా వేశారు.

# జిల్లా అభివృద్ధికి అందరూ కృషి చెయ్యాలి

**- భీశెట్టి ఘనంగా నూతన సంవత్సర వేడుకలు!!**



విజయనగరం, జనవరి 01, మేజర్‌న్యూస్: విజయనగరం జిల్లా అభివృద్ధికి పార్టీలు,ప్రజా సంఘాలు రాజకీయాలకి అతీతంగా పని చెయ్యాలని లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి కోరారు, జనవరి ఒకటి నూతన సంవత్సర వేడుకలు సందర్భంగా లోక్ సత్తా నాయకులు,ప్రజా సంఘాల ప్రతినిధులు భీశెట్టి ని అభినందించారు ఈ సందర్భంగా భీశెట్టి మాట్లాడుతూ జిల్లాలో యువత కు ఉపాధి అవకాశాలు పెరిగేలా,రైతులకు గిట్టుబాటు ధరలు వచ్చేలా,కొత్త పరిశ్రమలు వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం పై వత్తిడి తేవలసిన అవసరం ఉందని, జిల్లా కి ప్రభుత్వ వైద్య కళాశాల సాధనలో లోక్ సత్తా ప్రధాన భూమిక పోసించిందని, రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉన్నా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజలతో కలిసి పనిచేస్తుంది ఒక్క లోక్ సత్తా మాత్రమే నని అన్నారు,త్వరలో ప్రారంభమయ్యే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం లో విజయనగరం జిల్లా యువత ఉపాధికి తొలి ప్రాధాన్యత ఇస్తూ,శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల యువత కి కూడా ఉపాధి అవకాశాలు ఇవ్వాలని భీశెట్టి కోరారు,త్వరలోనే జిల్లా వ్యాప్తంగా అందరు ఎమ్మెల్యేలను కలిసి వినతిపత్రం అందచేస్తామని అన్నారు,ఈ కార్యక్రమంలో లోక్ సత్తా విజయనగరం నియోజకవర్గ అధ్యక్షుడు అల్లంశెట్టి నాగభూషణం, నగర అధ్యక్షుడు తాత్రాజు రాజారావు,బోర రమేష్,పాలుపొర్తి అప్పారావు,పతివాడ చంద్ర రావు,భీంపల్లి భాస్కర్, యాగాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి జోన్ కు కొత్త భవనాన్ని నిర్మిస్తాం

**- ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ**

అనకాపల్లి, జనవరి 1, మేజర్‌న్యూస్: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో గల ఏదు జోన్లను 10 జోన్లుగా పరిపాలన పరిపాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం మార్చడం జరిగిందని అనకాపల్లి జోనల్ కమిషనర్ చక్రవర్తి అన్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి జోన్ ను ఎమ్మెల్యే, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ గురువారం సందర్శించారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అనకాపల్లి జోన్ లో గల మున్సిపల్ ఆఫీస్ ను పూర్తిగా తొలగించి దాని స్థానంలో కొత్త భవనాన్ని నిర్మించడానికి అసెంబ్లీలో ప్రతిపాదించామని తెలియజేశారు. నూతన సంవత్సర సందర్భంగా మున్సిపల్ అధికారులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి జోనల్ కమిషనర్ కే చక్రవర్తి,టౌన్ ప్లానింగ్ అధికారి వర ప్రసాద్, జోన్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎం.పీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 1, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరం 2026 సందర్భంగా అనకాపల్లి పట్టణంలో ఉన్న ఎంపీ క్యాంపు కార్యాలయం గురువారం ఉదయం నుంచే జనసంద్రంగా మారింది. 2026 ఆగమనాన్ని పురస్కరించుకుని రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సి.ఎం రమేష్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడానికి పలువురు ఎమ్మెల్యే లు, చైర్మన్లు, ప్రముఖులు, అధికారులు,కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా ముఖ్య నాయకులతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు పరస్పరం తెలియజేశారు. జిల్లావ్యాప్తంగా దూర ప్రాంతాల నుంచి వచ్చిన కూటమి నాయకులు మర్యాదపూర్వకంగా కలసి, సంప్రదాయ బోకేలు మరియు శాలువాల బదులుగా పుస్తకాలు,పెన్నులు తదితర విద్యాసామాగ్రిని విద్యార్థులకు ఉపయోగపడే విధంగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఉదయం నుంచే వివిధ శాఖలకు చెందిన అధికారులు, పార్టీ ముఖ్య నాయకులు క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు.కార్యకర్తలు మరియు సామాన్య ప్రజలు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి తమ అభిమాన ఎంపీ ఆశీస్సులు తీసుకున్నారు.సందర్శకుల రాకతో క్యాంపు కార్యాలయం పండుగ వాతావరణంతో కళకళలాడింది వచ్చిన వారందరినీ సీ.ఎం రమేష్ చిరునవ్వుతో పలకరిస్తూ ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల ఆశీస్సులు మరో పదేళ్లు కూటమి పై ఉండాలి

**– రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర**



**అనకాపల్లి, జనవరి 1, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర స్వగృహం వద్ద 2026 నూతన సంవత్సరం వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మిత్రులు, బంధువులు, అభిమానులు, కూటమి పార్టీ నాయకులు సమక్షంలో కేక్ కటింగ్ నిర్వహించారు. అనంతరం ఒకరికి ఒకరు అందరూ బాగుండాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర ప్రజలు అందరూ భారీ స్థాయిలో గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి మద్దతు తెలిపారని, గడిచిన 2025 సంవత్సరాలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరిచిపోలేని విజయాలను అందించారని, ఏ రంగంలో చూసిన 2025 కేవలం ఒక గడిచిన సంవత్సరం కాదు అని, నాటి విధ్వంసం నుంచి ఆంధ్రప్రదేశ్ ను వికాసం వైపు నడిపించిన గొప్ప మలుపు, ఎన్నో సంక్షోభాలను, సమస్యలను, సవాళ్లను అధిగమించి గొప్ప పురోగతి సాధించిన సంవత్సరంగా 2025 గుర్తుండిపోతుంది అని, రాష్ట్ర ప్రజలు ఆశీస్సులు మరో 10 సంవత్సరాలు కూటమి ప్రభుత్వానికి ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, సచివాలయం సిబ్బంది, మహిళా సంఘం నాయకులు, గవర సంఘం నాయకులు, వేపార వేత్తలు, కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని మళ్ళ సురేంద్ర కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంకితభావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలి

**– జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా – పోలీసు కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు**



**అనకాపల్లి, జనవరి 1, మేజర్‌న్యూస్:** జిల్లా పోలీసు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు గురువారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా కేక్ కట్ చేసి, పోలీసు అధికారులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ఎస్పీని జిల్లా అదనపు ఎస్పీలు ఎం.దేవప్రసాద్, ఎల్.మోహనరావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు జిల్లాలోని వివిధ సబ్ డివిజన్ల అధికారులు పి.శ్రీనివాసరావు, డీఎస్పీలు జి.ఆర్.ఆర్.మోహన్, బి.మోహనరావు, ఈ.శ్రీనివాసులు తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలోని పలువురు సీఐలు, ఎస్సైలు కూడా ఉన్నతాధికారులను కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్వయంగా సిబ్బందికి మిఠాయిలు పంచిపెట్టి ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ “ఈ నూతన సంవత్సరంలో జిల్లా పోలీసు యంత్రాంగం మరింత సమర్థవంతంగా పనిచేసి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేస్తూ, ప్రజల మన్ననలు పొందాలి“ అని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## రహదారి నిబంధనలను విధిగా పాటించా

**- జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల గోడ పత్రికలను, కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 1, మేజర్‌న్యూస్:** రహదారిపై ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ సూచించారు. గురువారం కలెక్టరేట్ లో తన కార్యాలయంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను ప్రారంభించి, గోడ పత్రికలను, కరపత్రాలను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రహదారిపై జాగ్రత్తగా వాహనాన్ని నడపడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చుని, జరుగుతున్న ప్రమాదాలలో 90 శాతం నిబంధనలు పాటించకపోవడం వల్లే జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు తమ కుటుంబాలను, పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు జనవరి 01 నుంచి నుండి 31 వరకు జరుగుతాయని, ఈ నెల రోజుల పాటు రహదారి భద్రతా నియమాలు మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ వర్గాల ప్రజలకు, వాహన చోదకులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా కమిషనర్ జి. మనోహర్, మోటారు వాహన ఇన్స్పెక్టర్లు, సహాయ మోటారు వాహన ఇన్స్పెక్టర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి రాజ్యముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ

**పరవాడ, జనవరి 1 ,మేజర్‌న్యూస్:** మండలంలో ఇటీవల సర్వే పూర్తయిన గ్రామాలలో ప్రభుత్వ రాజముద్ర తో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలను గ్రామ సభలు నిర్వహించి పంపిణీ చేయనున్నామని తాసిల్దార్ కార్యాలయం నుండి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు రెండవ తేదీన ఈ బోనంగి గ్రామంలో ఉదయం 10 గంటల నుండి 1:00 వరకు మధ్యాహ్నం గొర్లివానిపాలెం గ్రామంలో రెండు గంటల నుండి మూడు గంటల వరకు గ్రామ సభలు నిర్వహించనున్నారు. అలాగే 5వ తేదీన పిఎస్ ,పిఆర్ బోనంగి గ్రామాల్లోనూ 6వ తేదీన భరణికం తానం గ్రామాల్లోనూ, 7వ తేదీన పెదముషిడివాడ, కన్నూరు గ్రామాల్లోనూ 8వ తేదీన ఈ మర్రి పాలెం గ్రామంలోనూ ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి రైతులకు నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయనున్నారు. కావున సంబంధిత విషయాన్ని ఆయా గ్రామాలలో భూములు ఉన్న ప్రజలు గుర్తించి గ్రామ సభలకు హాజరై పట్టాదారు పాసుపుస్తకాలు తీసుకోవలసినదిగా సూచించారు. పరవాడ వెన్నలపాలెం గ్రామాలకు సంబంధించిన పట్టాదార్ పాస్ పుస్తకాలు పూర్తిస్థాయిలో కార్యాలయానికి చేరుకోనందున ఆ రెండు గ్రామాలకు గ్రామ సభలు నిర్వహించే తేదీని ప్రకటిస్తామని తెలిపారు.

## నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్న ముత్యాల వెంకటేశ్వరరావు



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 1, మేజర్‌న్యూస్:** ఈ నూతన సంవత్సరం మీ జీవితాలలో ప్రతి రోజు సంతోషంగా, సుఖంగా ఉండాలని ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్ ) ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా జిల్లా నలుమూలల నుంచి ఎం వి ఆర్ అభిమానులు, శ్రేయోభిలాషులు, బంధు మిత్రులు విషెస్ చెప్పేందుకు గురువారం పట్టణంలోని ఎం వి ఆర్ ప్రధాన కార్యాలయంకు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఎం.వి.ఆర్ మాట్లాడుతూ, ఈ కొత్త సంవత్సరంలో మీ కలలు నెరవేరాలని, మీ ఆశలు ఫలించాలని ఎం వి ఆర్ కోరారు. మన సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, సమానత్వం నెలకొనాలని కోరుకుంటున్నానన్నారు. మన దేశం అభివృద్ధి అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, మన ప్రజలు సంతోషంగా జీవించాలన్నారు. కొత్త ఆశలతో, నూతన ఆశయాలతో, వినూత్న ఆరంభాలతో, సరికొత్త ఆలోచనలతో, గతం మిగిల్చిన జ్ఞాపకాలతో, చేదు అనుభవాల పాఠాలతో మీ కలల సహకారం చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ ఏడాది మీ ఇంటిల్లిపాదికీ సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలు, భోగభాగ్యాలతో తోలనాడాలని ఎం వి ఆర్ వెల్లడించారు. దీనిలో భాగంగా అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికీ మిఠాయిలు, కేకులు, బిస్కెట్లు పంచిపెట్టారు. అనంతరం అభిమానులు మాట్లాడుతూ, తారలతో నిండిన ఆకాశం ఎంత ప్రకాశవంతంగా ఉంటుందో, పువ్వులతో నిండిన వనము ఎంత అందంగా ఉంటుందో.. ఈ సంవత్సరం లో మీ జీవితం కూడా అంతే అందంగా ప్రశాంతంగా ఉండాలని ఎం వి ఆర్ కు ఆశీస్సులు అందించారు. గత సంవత్సరం ఇచ్చిన అనుభవాల స్ఫూర్తితో, మీరూ మరెన్నో విజయాలు సాధిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంవిఆర్ ను అభిమానులు కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని విజయరామరాజుపేట గ్రామ కమిటీ పెద్దలు, తుమ్మపాల అభిమానులు, ముదుర్తి గ్రామ అభిమానులు, కసింకోట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, ఏపీ స్టేట్ వైడ్ అక్కినేని నాగార్జున నాగచైతన్య అఖిల్ ఫాన్స్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాము యాదవ్, ఎలమంచిలి నియోజకవర్గ అభిమానులతో పాటు అడ్వకేట్ జయరాం తనయుడు హరిప్రసాద్, ఎం వి ఆర్ యువసేన సభ్యులు తదితరులు ఎం వి ఆర్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# పాత అంశాలపై స్టాండింగ్ కమిటీ

**విశాఖపట్నం, జనవరి 01, మేజర్‌న్యూస్:** అధికారం మనది. ప్రజాప్రతినిధులూ మనవవారే. ఇంకేముంది.. ఒకసారి వాయిదా పడినా.. మరోసారైనా ఆమోదం తెలుపుకునే అవకాశం ఉందన్నట్టుగా అధికారుల తీరుంది. ఇదిలా ఉండగా యోగా డే పేరిట వసూళ్లకు జీవీఎంసీ ప్రజారోగ్య శాఖ అధికారుల చేస్తున్న చిత్ర విచిత్ర విన్యాశాలు ఆశ్చర్యాన్ని గొలుపుతున్నాయి. గతేడాది జూన్ 21న యోగా డే సందర్భంగా ఏర్పాటు చేసిన మొబైల్ టాయిలెట్లకు చెల్లింపులు విస్తుగొలుపుతున్నాయి. విచిత్రంగా కార్యక్రమం నిర్వహించిన 6 నెలల తర్వాత తీరిగ్గా అనుమతి కోసం స్టాండింగ్ కమిటీ ముందు గత డిసెంబర్ నెల 6వ తేదీన నిర్వహించిన సమావేశంలో ముందుంచారు. ఇప్పటికే కేవలం మొబైల్ టాయిలెట్లకే రూ.20లక్షల మేర చెల్లింపుల కోసం గత స్టాండింగ్ కమిటీ సమావేశాల్లో అనుమతి తీసుకున్న జీవీఎంసీ ప్రజారోగ్య విభాగం అధికారులు..ఇన్ని నెలల తర్వాత గత డిసెంబర్లో రూ.1.62 కోట్ల మేర చెల్లింపులకు అనుమతి ఇవ్వాలంటూ ప్రతినపాదనలు సమర్పించడంపై ఒక్క రోజు అద్దె రూ.16 వేలంట. . జీవీఎంసీ సీఎంహెచ్ ఓ తీరుపై తీవ్ర విమర్శలు చేయడమే గాక అప్పుడు వచ్చిన పలు అజెండా అంశాలను సభ్యులు వాయిదా వేశారు.

**వాయిదా పడ్డవే తిరిగి..**గత స్థాయి సంఘం సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఈవెంట్కు సంబంధించి ఏర్పాటు చేసిన పోర్టబుల్ వీఐపటీ టాయిలెట్ యూనిట్స్ ఒక్క రోజు అద్దెకు రూ.16,200 చొప్పున ఏర్పాటు చేసినందుకు, బిల్లులు పాస్ చేయాలని వచ్చిన అంశాలన్నీ సభ్యుల ముందుకు చర్చకు వస్తే.. సభ్యులు సాడి పద్మారెడ్డి, రాపర్తి త్రివేణి వరప్రసాదరావు(రాపర్తి కన్నా) స్పందిస్తూ.. ఈ బిల్లు ఆమోదానికి సభ్యులు పూర్తిగా వ్యతిరేకమని, వీటిలో చాలా వరకు అవినీతి చోటు చేసుకుందని చెబుతూ ఆయా అంశాలపై పూర్తిగా విచారణ చేయాలని సభ్యు పట్టుబట్టడంతో మేయర్ పీలా శ్రీనివాసరావు వాయిదా వేశారు. తిరిగి వాయిదా పడ్డ ఆ అంశాలన్నీ శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించనున్న స్థాయి సంఘ సమావేశానికి సభ్యుల ముందుకు చర్చకు పెట్టారు.

**87 అంశాలతో స్థాయి సమావేశం..**జీవీఎంసీ మేయర్, స్థాయి సంఘం చైర్మన్ పీలా శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం స్థాయి సంఘసమావేశం నిర్వహించనున్నారు. 87 అంశాలు సభ్యుల ఆమోదానికి చర్చకు రానున్నాయి. వీటిలో పలు అభివృద్ధి పనులు, రెవెన్యూ, సర్వీస్ అంశాలున్నాయి.

**ఐఎస్ఆర్ కోసం.. రూ.2.30 కోట్ల పైబడే..**ఫిబ్రవరి నెలలో ఆర్కేబీచ్ వద్ద నిర్వహించనున్న అంతర్జాతీయ నౌకాదళ సమీక్ష-2026 కోసం దాదాపు రూ.2.30 కోట్ల పైబడే బీటీ రోడ్లు, రోడ్డు మరమ్మతులు, ఫుట్పాత్లు, సెంట్రల్ మీడియన్లు, కాలిబాటల పునరుద్ధరణతో అభివృద్ధి చేపట్టనున్నారు. దక్షిణ జోన్ 29వ వార్డు పరిధి ఎన్టీఆర్ విగ్రహం నుంచి కోస్టల్ బ్యాటరీ వరకు రూ.36.36 లక్షలతో బ్లాక్ టాప్ రోడ్లు, ఎన్టీఆర్ విగ్రహం నుంచి కోస్టల్ బ్యాటరీ తూర్పు వైపు రూ.35.30 లక్షలతో బీటీ రోడ్డు పునరుద్ధరణకు, 32వ వార్డు అల్లిపురం రోడ్డు ఉత్తరం వైపున ఉన్న బీటీ రోడ్డు పునరుద్ధరణకు రూ.36.40 లక్షలతోనూ, రూ.25.80 లక్షలతో రైల్వే రిజర్వేషన్ కౌంటర్ నుంచి అంబేడ్కర్ సర్కిల్ వరకు ఫుట్పాత్లు, సెంట్రల్ డివైడర్ బ్లాక్ల మరమ్మతులు, పెయింగింగ్, పోలీస్ బ్యారెక్స్ జంక్షన్ నుంచి చౌల్ట్రీ జంక్షన్ వరకు రూ.35.40 లక్షలతో బీటీ రోడ్డు పునరుద్ధరణ. 37వ వార్డు బీచ్ రోడ్డు భారత్ పెట్రోలియం బంక్ నుంచి నేవల్ క్యాంటీన్ వరకు రూ.33.50లక్షలతో బీటీ రోడ్డు పునరుద్ధరణ, అలాగే నేవల్ క్యాంటీన్ కొత్త జాలారిపేట జంక్షన్ వద్ద దెబ్బతిన్న కల్వర్టును రూ.27.25 లక్షలతో పున'నిర్మిండానికి పరిపాలన పరమైన ఆమోదానికి సభ్యుల ముందుకు చర్చకు రానున్నాయి.

# రాష్ట్రంలోనే మొట్టమొదటి మొబైల్ వాటర్ టెస్టింగ్ లాబొరేటరీ వాహనం ప్రారంభం

### -ప్రజల వద్దకే ఇక పై త్రాగు నీటి నాణ్యతా పరీక్షలు సదుపాయం -జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ చేతుల మీదగా ప్రారంభం

**విశాఖపట్నం, జనవరి 01, మేజర్‌న్యూస్:** ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా రాష్ట్రం లోనే మొట్ట మొదట గా విశాఖ నగరంలో మొబైల్ నీటి పరీక్ష ప్రయోగశాల (మొబైల్ వాటర్ టెస్టింగ్ లాబొరేటరీ) ను ప్రారంభించడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. గురువారం ఆయన విశాఖపట్నం వాటర్ సప్లై కంపెనీ ( విస్కో ) 40 లక్షల సి ఎస్ ఆర్ నిధులతో సమకూర్చిన మొబైల్ నీటి పరీక్ష ప్రయోగశాలను తొలిత డి ఎం ఓ హెచ్ కు అప్పగించిన ఈ వాహనాన్ని ప్రజలకు నిరంతరాయంగా సేవలు అందించేందుకు డి ఎం హెచ్ ఓ వారు జీవీఎంసీ తాగునీటి విభాగానికి నిరంతర నిర్వహణ నిమిత్తం అప్పగించగా ఆ మొబైల్ వాటర్ టెస్టింగ్ లాబొరేటరీ వాహనాన్ని కమిషనర్ బంగ్లా వద్ద కమిషనర్ జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ పి వి సత్యనారాయణ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ముందుగా వాహనం లో నీటి నాణ్యత పరీక్షలకు సంబంధించిన సాంకేతిక పరికరాలను, ప్రయోగశాలను పరిశీలించారు. నగర ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన మంచినీటిని అందించడమే లక్ష్యంగా విశాఖ నగర చరిత్రలో తొలిసారిగా ఇంతటి అత్యాధునిక సాంకేతికత కలిగిన మొబైల్ ల్యాబ్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ మొబైల్ వాహనంలో శిక్షణ పొందిన ప్రొఫెషనల్ కెమిస్టులు అందుబాటులో ఉంటారన్నారు. వీరు అత్యాధునిక పరికరాల ద్వారా నీటి నాణ్యతను శాస్త్రీయంగా విశ్లేషిస్తారన్నారు. నగరంలోని అన్ని వార్డుల పరిధిలో ఉన్న నివాస ప్రాంతాల వద్దకే ఈ వాహనం నేరుగా వెళ్తుందని, ప్రజలు తాము త్రాగే నీరు ఎంతవరకు సురక్షితమో అక్కడికక్కడే తెలుసుకోవచ్చన్నారు. ఈ వాహనంలో



సుమారు 40 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన స్పెక్ట్రోఫోటోమీటర్, టర్బిడిటీ మీటర్, డిజిటల్ టైట్రేటర్ వంటి 7 రకాల అధునాతన పరికరాలు ఉన్నాయి. వీటి ద్వారా నీటిలోని హానికర లోహాలు, బ్యాక్టీరియా, క్లోరిన్ శాతం మరియు నీటి కఠినత్వాన్ని తక్షణమే గుర్తించవచ్చునన్నారు. కలుషిత నీటి ద్వారా ప్రబలే అతిసారం, టైఫాయిడ్ వంటి వ్యాధులను అరికట్టడానికి ఈ ముందస్తు పరీక్షలు ఎంతో దోహదపడతాయని కమిషనర్ తెలిపారు.నగర ప్రజలందరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జీవీఎంసీ వాటర్ సప్లై విభాగం ఆధ్వర్యంలో ఈ వాహనం ప్రతి వార్డులో పర్యటించేలా ఒక ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేస్తున్నామన్నారు..ఈ కార్యక్రమంలో జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్లు పళ్ళమరాజు, ఏడుకొండలు, కార్యనిర్వాహక ఇంజనీర్లు మురళీకృష్ణ, శ్రీనివాస్ , ఇతర జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

# జీవీఎంసీ కమిషనర్ కు శుభాకాంక్షలు వెల్లువ



**విశాఖపట్నం, జనవరి 01, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ కు జీవీఎంసీ అధికారులు, ఉద్యోగులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం జీవీఎంసీ కమిషనర్ బంగ్లాలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు పీఎం సత్యవేణి ,ఎస్ ఎస్ వర్మ, డివి రమణమూర్తి ,ఉన్నతాధికారులు ,అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ,పలువురు కార్పొరేటర్లు, కాంట్రాక్టర్లు ,కమిషనర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమిషనర్ అందరితో కలిసి నూతన సంవత్సర కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2025 సంవత్సరంలో జిపిఎంసి అద్భుతమైన కార్యక్రమాలైన యోగాంధ్ర 2025, సిఐఐ పార్ట్నర్షిప్ సమ్మిట్ తదితర కార్యక్రమాలకు ప్రధాన పాత్ర పోషించిందని తద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జీవీఎంసీ కి మంచి ఘనత లభించిందన్నారు. 2026వ సంవత్సరంలో కూడా ఐ ఎఫ్ ఆర్ వంటి అంతర్జాతీయ కార్యక్రమాలు జరుగుతున్నందున ఆ దిశగా జీవీఎంసీ అధికారులు మరింత చిత్తశుద్ధితో విశాఖ నగర అభివృద్ధి శాఖ సేవలను అందించి జీవీఎంసీకి మరింత పేరు ప్రతిష్టలను సాధించాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ నూతన సంవత్సరంలో నగర ప్రజలు, జీవీఎంసీ అధికారులు సిబ్బంది సుఖసంతోషాలతో జీవించాలని అలాగే విశాఖ నగర అభివృద్ధి జరగాలని కోరుకున్నట్లు తెలిపారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న వాసుపల్లి

**అక్కయ్యపాలెం, జనవరి 1, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. బుధవారం స్వామివారి ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ భూలోక వైకుంఠ దర్శనం లభించడం సామాన్య విషయం కాదన్నారు. స్వామివారిని దర్శించుకోవాలన్నా ఆయన ఆశీస్సులు ఉండాలన్నారు. రాష్ట్రం సుభిక్షంగా సంతోషంగా ఉండాలని వాసుపల్లి ఆకాంక్షించారు. అలాగే ప్రజానేత జగన్మోహన్ రెడ్డి ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రజల కోరుకుంటున్నా విధంగా మళ్లీ జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన అందించేలా వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు కలగాలని కోరారు. స్వామివారి దర్శనంలో సతీమణి ....

## ఎమ్మెల్యే కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### కార్పొరేటర్ కెల్ల, వార్డు అధ్యక్షులు ఏడువాక, తెదేపా నాయకలు



**ఆరిలోవ, జనవరి 1, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరం సందర్భంగా విశాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ని 13వ వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు ఆధ్వర్యంలో వార్డు నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ వెళ్లి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, ఉపాధ్యక్షులు మారిక జక్కన్న, కిల్లంశెట్టి శ్రీనివాసరావు, తెలుగు యువత అధ్యక్షులు వడిసెల శ్రీను, తూర్పు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పట్టా నూకరాజు నాయకులు గుంజా శ్రీను, డోల భవిరిడు, కాశి, నూర్జహాన్, లాలు, జ్యోతి, మాసా బత్తుల శ్రీను, సూర్యనారాయణ, కల్లూరి వెంకటేష్, టంకాల కేశవ్, రొక్కం నరేష్, తురకపూడి మోహన్ కృష్ణ, యల్లమిల్లి రామకృష్ణ,రెడ్డి రాజు తదితరులు శుభాకాంక్షలు తెలియజేసారు..

## శిల్పారామంలో అద్భుత సంస్కృతిక నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులు





**మధురవాడ, జనవరి 1, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం శిల్పారామంలో ఆంగ్ల నూతన సంవత్సరశీ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమక్రమాలలో భాగంగా జోష్ డాన్స్ అకాడమీ చిన్నారులచే నిర్వహించారు. శాస్త్రీయ, జానపద నృత్యములు మరియు ఇంద్రజాలు నిర్వహించారు. చిన్నారులు చేసిన ప్రదర్శనలు సందర్శకులను, వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనలో వేయివేల గోపాల, ముకుంద ముకుంద, గోకుల కృష్ణా, గోపికమ్మ, రాగిని కళ్యాణఓ, జగడపు తరముల జాజర, బావములోన, ఐగిరినందిని గీతాలకు నిధి, సుహాని, కొస్మిత, మహాన్యా, దక్షిత, భవిష్య, మూక్ష, హాసిని, నృత్య ప్రదర్శన చేసారు. ఈ గీతాలకు మురళి గోవింద్ నృత్య దర్శకత్వం వహించారని శిల్పారామం పరిపాలన అధికారి రమేష్ రెడ్డి ప్రకటన ద్వారా వెల్లడించారు.

# మా సొంత సచివాలయం మా ఇష్టం!!

**• పద్మనాభంలో పెన్షన్ ల పేరుతో సచివాలయ ఉద్యోగులు విధులకు డుమ్మా**

**• గ్రామస్థాయిలో అధికారులు అందుబాటులో లేక ప్రజలు అవస్థలు**

**• ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువాయే జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి**

**పద్మనాభం, జనవరి 01, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలంలో కొన్ని సచివాలయాలలో ఉద్యోగులు మా సచివాలయాలు మా ఇష్టం అన్న రీతిగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా సమయానికి ఉద్యోగులు అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. కొన్ని గ్రామాలలో అయితే కొంతమంది సచివాలయ ఉద్యోగులు విధులకు ఎప్పుడు వస్తున్నారో, ఎప్పుడు వెళుతున్నారో అన్న విషయం కూడా ఎవరికీ తెలియడం లేదు. మరీ ముఖ్యంగా ప్రతీ నెల పెన్షన్ లు ఇచ్చే సమయంలో కొన్ని సచివాలయాలలో ఉద్యోగులు ఒక్క పూటకే పరిమితం అవుతున్నారు. ఇదేంటని అడిగితే మా పై అధికారులు పెన్షన్ లు ఇచ్చే సమయంలో త్వరగా విధులకు హాజరవుతారు కనుక, మధ్యాహ్నం వరకు మాత్రమే విధులు నిర్వహించమని చెప్పినట్లు కొంతమంది ఉద్యోగులు సమాధానాలు చెబుతున్నట్లు తెలుస్తుంది. ఇటువంటి పొంతనలేని సమాధానాలు చెబుతున్న ఉద్యోగులపై స్థానికంగా ఉన్న ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థాయిలో అధికారులు అందుబాటులో లేక అత్యవసర పనిమీద వస్తున్న కొంతమంది ప్రజలు, వాళ్ల పనులు పూర్తికాక తీవ్ర నిరాశకు గురవుతున్నారు. మండలంలో ఉన్నటువంటి చాలా సచివాలయాల లో పెన్షన్ లు ఇచ్చే సమయంలోనే కాకుండా నెలలో చాలా రోజులు పూర్తిస్థాయిలో విధులు నిర్వహించకుండా, తమ సొంత పనులు పై దృష్టి పెడుతూ ప్రజల యొక్క దరఖాస్తులను పక్కన పెడుతున్నారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. మరికొన్ని సచివాలయాలలో అయితే స్థానికంగా ఉన్న సర్పంచ్ లు ఇలా విధులకు డుమ్మా కొట్టి, ప్రజలకు పనులకు ఆటంకం కలిగించడం సరికాదని చెప్పినప్పటికీ సర్పంచ్ ల మాట కూడా కొంతమంది ఉద్యోగులు వినడం లేదు. చాలా గ్రామాలలో సచివాలయ ఉద్యోగులు అందుబాటులో లేకపోవడంతో, చాలామంది ప్రజలు మండల కార్యాలయాలలో దరఖాస్తులు పెట్టుకునే పరిస్థితి నెలకొంది. మండల కార్యాలయాలలో దరఖాస్తులు పెట్టుకున్నా,మండల స్థాయి అధికారులు తిరిగి మీరు గ్రామ సచివాలయాలలోని దరఖాస్తు చేసుకోవాలని మరలా గ్రామ సచివాలయాలకే పంపిస్తున్నారు. ఇటు సచివాలయాలకు వెళ్తే సచివాలయ ఉద్యోగులు



అందుబాటులో లేక, అటు మండల కార్యాలయాలకు వెళ్లి దరఖాస్తు చేసుకుందామంటే మరలా సచివాలయాలకి పంపించడంతో కొన్ని సచివాలయాల లో ఉద్యోగులపై ప్రజలు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితిని మార్చమని కొంతమంది ప్రజలు మండల స్థాయి అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకొని వెళ్ళినప్పటికీ ఫలితం లేకుండా పోతుందని కొంతమంది స్థానికులు వాపోతున్నారు. విధులు నిర్వహించవలసిన సమయంలో ఇలా సచివాలయాలకు తాళాలు వేసి,విధులకు డుమ్మా కొడుతున్న కొంతమంది సచివాలయ ఉద్యోగులకు ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తున్నట్లు కూడా విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలో ఉన్న సచివాలయాలలో ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించకపోవడంతోనే అంతలా తెగించి సచివాలయాలకు విధులు నిర్వహించవలసిన సమయంలో తాళాలు వేసుకొని విధులకు డుమ్మా కొడుతున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ సచివాలయ ఉద్యోగులు సమయానికి విధులకు హాజరై, ప్రజలకు అందుబాటులో ఉండేలా ఉన్నతాధికారులు దృష్టి పెట్టాలని స్థానికంగా ఉన్న ప్రజలు ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు. మరీ ముఖ్యంగా ఇలా విధులకు డుమ్మా కొడుతున్న సచివాలయ ఉద్యోగులపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు ఉన్నతాధికారులను కోరుకుంటున్నారు.

## లయన్స్ హాస్పిటల్ అభివృద్ధికి ప్రవాంధ్రుల బారీ విరాళం

**విశాఖఎడ్యుకేషన్, జనవరి 1, మేజర్‌న్యూస్:** నూతన సంవత్సరంలో లయన్స్ హాస్పిటల్ అభివృద్ధికి ప్రవాసాంధ్రుల భారీ విరాళం అందించారు. ఈసందర్భంగా లయన్స్ క్యాన్స ర్ అండ్ జనరల్ హాస్పిటల్ ఏయూ పూర్వ రిజిస్ట్రార్, లయన్స్ జిల్లా గవర్నర్ మేనేజింగ్ ట్రస్టీ ఆచార్య వెలగపూడి ఉమామహేశ్వరరావు నకు ప్రవాసాంధ్రులు లక్షా యాభై వే ల రూపాయలు గురువారం అందజేసారు. ఈసందర్భంగా కేకు కటింగ్ చేసి నూతన సం వత్సర శుభాకాంక్షలు తెలిపారు. లయన్స్ హాస్పిటల్ ఆర్థోపెడిక్ విభాగంమరింత అభివృ ద్ధిచేయడానికి ఈ నిధులు వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్టీ లయన్ ప్రొఫెసర్ వి. ఉమా మహేశ్వరరావు చెక్కును అందుకున్నారు మరియు పద్మజ ఉదార విరాళానికి కృతజ్ఞతలు తెలిపారు. లయన్స్ మల్టిపుల్ కౌన్సిల్ సెక్రటరీ లయన్ ఎం. ఉషా రాజు, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ మోహన్ పాత్రో, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కళ్యాణ్ ప్రసాద్, యూరాలజిస్ట్ డాక్టర్ అనురాగ్



జోస్, డెర్మటాలజిస్ట్ డాక్టర్ మాల, డాక్టర్ వెంకటేశ్వర్లు, లయన్ నాయకులు చంద్రశేఖర్, ఉదయ్ శంకర్, రామారావు, దుర్గా ఆనంద్, ఇతర వైద్యులు, లయన్ నాయకులు మరియు ఆసుపత్రి సిబ్బంది చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు..

# బాధ్యతతో పాటు మానవీయత

**• వృద్ధులు, అనాథ మహిళలతో నూతన సంవత్సరాన్ని జరుపుకున్న పెందుర్తి పోలీసులు**

**• పోలీసులు పై ప్రజల్లో ప్రశంసలు**



**పెందుర్తి, డిసెంబర్ 01, మేజర్‌న్యూస్:** ఖాకీ అంటే కేవలం కఠినత్వం మాత్రమే కాదుడ ఆప్యాయత, ఆదరణ, మానవీయత కూడా అన్న సత్యాన్ని పెందుర్తి పోలీసులు మరోసారి నిరూపించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పెందుర్తి పోలీస్ స్టేషన్ సీఐ కె.వి. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది,తమ పరిధిలోని లొయోలా ఓల్డ్ ఏజ్ హోమ్‌లో నివసిస్తున్న వృద్ధులు, అలాగే శక్తి సదన్‌లో ఆశ్రయం పొందుతున్న అనాథ మహిళలతో కలిసి నూతన సంవత్సరాన్ని ఆత్మీయంగా జరుపుకున్నారు.పండుగ అనగానే కుటుంబ సభ్యులు గుర్తుకు వచ్చే ఈ సమయంలో,ఎవరో తమను గుర్తుంచుకొని వచ్చారనే భావన వృద్ధులు, మహిళల కళ్లలో ఆనందంగా మెరిసింది.పోలీస్ సిబ్బంది వారితో కలిసి కేక్ కట్ చేసి, వారి జీవితాలను ఆత్మీయంగా వింటూ, నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు.ఆ క్షణాలు అక్కడి వాతావరణాన్ని భావోద్వేగంగా మార్చాయి.సమాజానికి సేవ చేయడమే పోలీస్ శాఖ యొక్క ముఖ్యమైన ధ్యేయమని భావిస్తూ, అనాధలుగా జీవిస్తున్న వారితో కలిసి పండుగను జరుపుకోవడం నిజంగా ప్రశంసనీయమని ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు. పెందుర్తి పోలీసుల ఈ మానవీయ చర్యలు ప్రజల్లో పోలీసులపై విశ్వాసాన్ని మరింత బలపరుస్తున్నాయని వారు పేర్కొన్నారు.శాంతి భద్రతల పరిరక్షణతో పాటు, సమాజంలోని చివరి వ్యక్తి వరకు చేరి ఆనందాన్ని పంచడమే నిజమైన పోలీసింగ్ అని నిరూపిస్తూ పెందుర్తి పోలీసుల నూతన సంవత్సర వేడుకలు అందరికీ ఆదర్శ ంగా నిలిచాయి.



## నగర మేయర్ కు శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్లు



**విశాఖపట్నం, జనవరి 01, మేజర్‌న్యూస్:** విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావుకు పలువురు కార్పొరేటర్లు జీవీఎంసీ ఉన్నతాధికారులు, అధికారులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం పెందుర్తిలోని తన నివాసంలో పలువురు కార్పొరేటర్లు తోపాటు జీవీఎంసీ ఉన్నతాధికారులు, అధికారులు, కాంట్రాక్టర్లు, పలువురు పార్టీ నాయకులు తదితరులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ 2025 లో విశాఖ నగర అభివృద్ధికి , కార్పొరేటర్లు ,జీవీఎంసీ అధికారులు ఉద్యోగులు విశేష కృషి చేశారని, ఎన్నో మహత్తరమైన కార్యక్రమాలు యోగాంధ్ర 2025, సిఐఐ సమ్మిట్, గిరి ప్రదక్షిణ, చందనోత్సవం, నేవీ డే, జరుపుకున్నామని, 2026 లో కూడా విశాఖ నగర అభివృద్ధికి అందరూ కృషి చేయాలని, ప్రజలకు మంచి సేవలను అందించాలని అలాగే నగర అభివృద్ధి జరగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

# భీమిలి కోసం మాస్టర్ ప్లాన్

### భీమిలి ఎమ్మెల్యే గంటా



**భీమిలి, జనవరి 01, మేజర్‌న్యూస్:** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న భీమిలి మధురవాడ ప్రాంతాల కోసం మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామని, దీని కోసం జీవీఎంసీ కమిషనర్ తో వచ్చే నెల మొదటివారంలో సమావేశం నిర్వహించనున్నట్టు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు.భీముని పట్నం, మధురవాడ జోనల్ కార్యాలయాల ను గురువారం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విశాఖకు వలస వచ్చేవారిలో మూడొంతులకు పైగా మధురవాడలోనే స్థిర నివాసం ఏర్పరుచుకుంటున్నారని చెప్పారు. పాలనా సౌలభ్యం కోసం జోనల్ వ్యవస్థను విస్తరించామన్నారు. మధురవాడ జోన్ లో తూర్పు నియోజకవర్గానికి చెందిన వార్డులు కూడా ఉండడంతో పరిపాలన ఇబ్బందులు తలెత్తేవని వెల్లడించారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గాన్ని ఒక్కో జోన్ గా పునర్వ్యవస్థీకరిస్తున్న నేపథ్యంలో భీమిలి కూడా ఒకే జోన్ చేస్తామన్న ప్రతిపాదన వచ్చిందన్నారు. అయితే భీమిలి, మధురవాడల ప్రాముఖ్యాన్ని దృష్టిలో ఉంచుకుని రెండు జోన్లు కొనసాగించామని వివరించారు. భీముని పట్నం జోన్ లో 1,2,3,4వార్డు లుమధురవాడ జోన్ లో 5,6,7,8,98వార్డు లు కలిపి 9జోన్ లు భీమిలి నియోజకవర్గం కు కేటాయించారు. 2024 ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని అందించిన భీమిలిని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో భీమిలి మధుర వాడ జోనల్ కమిషనర్ లు కాలుష్య నియంత్రణ మండలి డైరెక్టర్ పంచకర్ల సందీప్, 9వార్డుల కార్పొరేటర్లు హాజరయ్యారు.

## సెంచూరియన్ ఛాన్సలర్ ఆచార్య జి.ఎస్.ఎన్.రాజు



**విశాఖఎడ్యుకేషన్, జనవరి 1, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయ పూర్వ వైస్ ఛాన్సలర్, సెంచూరియన్ యూనివర్శిటి ఛాన్సలర్ క ల్నల్ ఆచార్య జి.ఎస్.ఎన్. రాజు నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొ న్నారు. ఈసందర్భంగా వివిధ కళాశాల ప్రిన్సిపల్స్, ఆచార్యులు, ఉద ద్యోగులు, పరిశోధకులు ఆచార్య జిఎస్ఎన్ రాజు శుభాకాంక్షలు తెలి యజేసారు. ఈ సందర్భంగా ఆయన పరిశోధకులు ఆయన ఆశీర్వా ధం తీసుకున్నారు..

# మధురవాడ జోన్ కార్యాలయం ప్రారంభం చేసిన గంటా

- పరిపాలనా సౌలభ్యం కొరకు జోన్ల పునర్విభజన
- మధురవాడ జోన్ పరిధిలో 5,6,7,8,98 వార్డులు, గంటా



**మధురవాడ, జనవరి 01, మేజర్‌న్యూస్:** ప్రజలకు పాలనను మరింత చేరువ చేసేందుకే కూటమి ప్రభుత్వం జీవీఎంసీలో జోన్ల సంఖ్యను పెంచిందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. మొత్తం విశాఖలో 10 జోన్ లు గా ఏర్పాటు చేశారని, భీమిలి నియోజకవర్గం లో భీమిలి జోన్, మధురవాడ జోన్ లు గా విభజించారని అన్నారు. అందులో భాగంగా గురువారం మధురవాడలో నూతనంగా ఏర్పాటు అయ్యిన జీవీఎంసీ జోన్-2 కార్యాలయాన్ని మధురవాడ జోన్ గా మార్పు చేసి ఆయన స్థానిక కార్పొరేటర్లతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గంటా మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, పెరిగిన జనాభాకు అనుగుణంగా జీవీఎంసీ గతంలో ఉన్న 8 జోన్లను 10 జోన్లుగా పునర్వ్యవస్థీకరించినట్లు తెలిపారు. 2026 జనవరి 1వ నుండి ఈ నూతన జోన్లు అందుబాటులోకి వచ్చాయని, దీనివల్ల ప్రజలకు, అధికారులకు మధ్య దూరం తగ్గి అభివృద్ధి, సంక్షేమ పథకాలు వేగంగా అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మధురవాడ జోన్ పరిధిలోకి 5, 6, 7, 8, 98 వార్డులు వస్తాయని, నూతన జోనల్ కమిషనర్‌గా అయ్యప్ప నాయుడు బాధ్యతలు చేపట్టారని వివరించారు. అనంతరం పంచకర్ల సందీప్ తో ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కార్యదర్శి పంచకర్ల సందీప్, చిక్కాల విజయబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, కార్పొరేటర్లు మొల్లి హేమలత, లొడగల అప్పారావు, జిల్లా నాయకులు దొరబాబు, నాగోతి సూర్యప్రకాష్, బీసీ డైరెక్టర్లు మామిడి దుర్గారావు, 5,6,7,8, కూటమి నాయకులు కార్యకర్తలు, జీవీఎంసీ అధికారులు, హెచ్ ఓ డి లు, సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఈస్ట్ జోన్ జోనల్ కార్యాలయాన్ని ప్రారంభించిన నగర మేయర్



విశాఖపట్నం, **జనవరి 01, మేజర్‌న్యూస్:** విశాఖ నగర అభివృద్ధి దిశగా, జిపిఎంసి పరిపాలన సౌలభ్యం కొరకు జోనల్ పునర్వస్తీకరణ చేయడం జరిగిందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన జీవీఎంసీ పరిధిలో ఆశిల్ మెట్ట వద్ద ఉన్న ఈస్ట్ జోన్ జోనల్ కార్యాలయాన్ని తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, కార్పొరేటర్లు కెల్లా సునీత, అప్పారి శ్రీవిద్య, గొలగాని మంగ వేణి, గేదెల లావణ్య, గొలగాని వీరారావు జోనల్ కమిషనర్ కె.శివ ప్రసాద్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 8 జోన్లను 10 జోన్లుగా పునర్వస్తీకరణ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు మేరకు జనవరి 1 నుండి జీవీఎంసీలో 10 జోనల్ కార్యాలయాలను ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా ఈస్ట్ జోనల్ కార్యాలయాన్ని ప్రారంభించామని తెలిపారు. జనాభాకు అనుగుణంగా ప్రజలకు అందుబాటులో పరిపాలన సౌలభ్యం కొరకు 10 జోనల్ కార్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలకు చేరువలో రాజకీయ నాయకులు, అధికారులు ఉంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఫలాలు అందరికీ అందుతాయిని తెలిపారు. అలాగే ఇకపై ఈ జోనల్ కార్యాలయాలలో ప్రభుత్వ సేవలు అన్ని అందుబాటులో ఉంటాయని తెలిపారు. అనంతరం తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని ప్రజలకు చేరువలో పాలకులు అధికారులు ఉంటే అభివృద్ధి సంక్షేమం అమలు చేసేందుకు వీలవుతుందని అందుకు అనుగుణంగా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని ప్రస్తుతం ఉన్న 8 జోన్లకు బదులుగా 10 జోన్లుగా పునర్వ్యవస్థీకరణ చేయడం జరిగిందని అందులో భాగంగా ఈస్ట్ జోనల్ కార్యాలయాన్ని నేడు ప్రారంభించామని తెలిపారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 8 జోన్లను 10 జోన్లుగా పునర్వస్తీకరణ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు మేరకు జనవరి 1 నుండి జీవీఎంసీలో 10 జోనల్ కార్యాలయాలను ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా ఈస్ట్ జోన్ జోనల్ కార్యాలయాన్ని ప్రారంభించామని తెలిపారు. జనాభాకు అనుగుణంగా ప్రజలకు అందుబాటులో పరిపాలన సౌలభ్యం కొరకు 10 జోనల్ కార్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే ఇకపై ఈ జోనల్ కార్యాలయాలలో ప్రభుత్వ సేవలు అన్ని అందుబాటులో ఉంటాయని తెలిపారు. త్వరలో జరగబోయే తూర్పు జోన్ స్థాయి సమీక్ష సమావేశానికి సంబంధించిన అభివృద్ధి పనులు, ప్రతిపాదనలు నివేదిక రూపంలో సిద్ధం చేసి ఉంచాలని జోనల్ కమిషనర్ శివప్రసాద్ కు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోనల్ కార్యాలయం అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# నార్త్ జోన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు



విశాఖపట్నం, **జనవరి 01, మేజర్‌న్యూస్:** విశాఖ నగర అభివృద్ధి దిశగా, జిపిఎంసి పరిపాలన సౌలభ్యం కొరకు జోనల్ పునర్వస్తీకరణ చేయడం జరిగిందని ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు పి.విష్ణుకుమార్ రాజు, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. గురువారం వారు జీవీఎంసీ పరిధిలో మాధవధార వుడా కాలనీలో గల నార్త్ జోనల్ కార్యాలయాన్ని అదనపు కమిషనర్ డివి రమణమూర్తి, ఇన్చార్జి జోనల్ కమిషనర్ బి. రాము, కార్పొరేటర్లు ఆళ్ల లీలావతి, రెయ్యి వెంకటరమణ, కంటిపాము కామేశ్వరి, పర్యవేక్షక ఇంజనీర్ సంపత్ కుమార్, జోనల్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు జొన్న కార్యాలయంలో గల అన్ని విభాగాలను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 8 జోన్లను 10 జోన్లుగా పునర్వ్యవస్థీకరణ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు మేరకు జనవరి 1 నుండి జీవీఎంసీలో 10 జోనల్ కార్యాలయాలను ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా మాధవదార కూడా కాలనీలో నూతనంగా నార్త్ జోన్ జోనల్ కార్యాలయాన్ని జీవీఎంసీ కమిషనర్ తో కలిసి ప్రారంభించామని తెలిపారు. ప్రజలకు చేరువలో రాజకీయ నాయకులు, అధికారులు ఉంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఫలాలు అందరికీ అందుతాయిని తెలిపారు. అలాగే ఇకపై ఈ జోనల్ కార్యాలయాలలో ప్రభుత్వ సేవలు అన్ని అందుబాటులో ఉంటాయని తెలిపారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ జనాభాకు అనుగుణంగా ప్రజలకు అందుబాటులో పరిపాలన సౌలభ్యం కొరకు 10 జోనల్ కార్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందని నూతనంగా ఏర్పాటు చేసిన నార్త్ జోన్ కార్యాలయంలో ప్రజలు ప్రభుత్వం అందించిన సేవలను వినియోగించుకోవాలని, అధికారులు, ఉద్యోగులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సేవలను ప్రజలకు అందించేలా చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని అధికారులకు, ఉద్యోగులకు సూచించారు. నార్త్ జోను నూతనంగా ఏర్పాటు అయినందున ప్రజలకు అవగాహన కల్పించే దిశగా సచివాలయ కార్యదర్శులు ప్రజలకు తెలియపరచాలని కమిషనర్ ఆదేశించారు. త్వరలో జరగబోయే నార్త్ జోన్ జోనల్ స్థాయి సమీక్షకు, ప్రజా ప్రతినిధులకు, కార్పొరేటర్లకు తెలియపరచి నార్త్ జోన్ లో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర ప్రతిపాదనలకు సంబంధించి నివేదికలను తయారుచేసి సిద్ధంగా ఉంచాలని జోనల్ కమిషనర్ రాముకు కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నార్త్ జోన్ జోనల్ అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# పెందుర్తి నూతన జోనల్ కార్యాలయాన్ని ప్రారంభించిన నగర మేయర్



**పెందుర్తి, జనవరి 01, మేజర్‌న్యూస్:** విశాఖ నగర అభివృద్ధి దిశగా, జిపిఎంసి పరిపాలన సౌలభ్యం కొరకు జోనల్ పునర్వస్తీకరణ చేయడం జరిగిందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం ఆయన జీవీఎంసీ పరిధిలో పెందుర్తి జోనల కార్యాలయాన్ని పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబుతో కలిసి ప్రారంభించారు. జనవరి 1 నుండి జీవీఎంసీలో 10 జోనల్ కార్యాలయాలను ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా పెందుర్తి జోనల్ కార్యాలయాన్ని పెందుర్తి శాసనసభ్యులతో కలిసి ప్రారంభించామని తెలిపారు. జనాభాకు అనుగుణంగా ప్రజలకు అందుబాటులో పరిపాలన సౌలభ్యం కొరకు 10 జోనల్ కార్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలకు చేరువలో రాజకీయ నాయకులు, అధికారులు ఉంటే అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఫలాలు అందరికీ అందుతాయిని తెలిపారు. అలాగే ఇకపై ఈ జోనల్ కార్యాలయాలలో ప్రభుత్వ సేవలు అన్ని అందుబాటులో ఉంటాయని తెలిపారు. అనంతరం పెందుర్తి శాసనసభ్యులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని ప్రజలకు చేరువలో పాలకులు అధికారులు ఉంటే అభివృద్ధి సంక్షేమం అమలు చేసేందుకు వీలవుతుందని అందుకు అనుగుణంగా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని ప్రస్తుతం ఉన్న 8 జోన్లకు బదులుగా 10 జోన్లుగా పునర్వ్యవస్థీకరణ చేయడం జరిగిందని అందులో భాగంగా నేడు పెందుర్తి లో ఉన్న జోనల్ కార్యాలయాన్ని ప్రారంభించామని తెలిపారు. జోనల్ కమిషనర్ హెచ్.శంకరరావు, పెందుర్తి జోనల్ కార్యాలయం అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## గాజువాక జోన్ జోనల్ కార్యాలయాన్ని ప్రారంభం



**గాజువాక, జనవరి 01, మేజర్‌న్యూస్:** జిపిఎంసి పరిపాలన సౌలభ్యం కొరకు జోనల్ పునర్వస్తీకరణ చేయడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. గురువారం ఆయన జీవీఎంసీ పరిధిలో గాజువాక జోన్ జోనల్ కార్యాలయాన్ని గాజువాక శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, గాజువాక జోనల్ కమీషనర్ బి.ఆర్.ఎస్.శేషాద్రి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 8 జోన్లను 10 జోన్లుగా పునర్వస్తీకరణ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులు మేరకు జనవరి 1 నుండి జీవీఎంసీలో 10 జోనల్ కార్యాలయాలను ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా గాజువాక జోన్ జోనల్ కార్యాలయాన్ని గాజువాక శాసనసభ్యులతో కలిసి ప్రారంభించామని తెలిపారు. జనాభాకు అనుగుణంగా ప్రజలకు అందుబాటులో పరిపాలన సౌలభ్యం కొరకు 10 జోనల్ కార్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే ఇకపై ఈ జోనల్ కార్యాలయాలలో ప్రభుత్వ సేవలు అన్ని అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజలకు అవసరమయ్యే సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి మొదలైనవి త్వరితగతిన ప్రజలకు అందించాలని అధికారులకు సూచించారు. 20 వార్డులుగా ఉన్న గాజువాక జోన్ ను 15 వార్డులుగా వ్యవస్థీకరించడం జరిగిందన్నారు. గాజువాక జోనల్ కార్యాలయం మరమ్మతులు చేపట్టేందుకు నివేదిక అందించాలని జోనల్ కమిషనర్ శేషాద్రిని కమీషనర్ ఆదేశించారు. అనంతరం గాజువాక శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రజా సంక్షేమ ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని ప్రజలకు చేరువలో పాలకులు, అధికారులు ఉంటే అభివృద్ధి, సంక్షేమం అమలు చేసేందుకు వీలవుతుందని అందుకు అనుగుణంగా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని ప్రస్తుతం ఉన్న 8 జోన్లకు బదులుగా 10 జోన్లుగా పునర్వ్యవస్థీకరణ చేయడం జరిగిందని అందులో భాగంగా నేడు గాజువాకలో ఉన్న జోనల్ కార్యాలయాన్ని ప్రారంభించామని తెలిపారు. జరగబోయే జోనల్ స్థాయి సమీక్షలో గాజువాక ప్రాంత అభివృద్ధిపై నివేదికను తయారు చేయాలని శాసన సభ్యులు కమిషనర్ కు సూచించారు. గాజువాక జోన్ ప్రాంత ప్రజలు ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలను ఇకపై గాజువాక జోన్ నుండి పొందగలరని ప్రజలకు తెలుపారు.